RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in




04 జూలై 2025 శుక్రవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:30



# ప్రజాబలం

04 జూలై 2025 శుక్రవారం


## నాణ్యత, నైపుణ్యాలు లేని చదువులేల?

పుస్తకాల బరువులు పెరుగుతున్నాయి. బట్టీచదువులతో జ్ఞానం విద్యార్థుల మస్తకాలను తాకడంలేదు. నేటి విద్యావ్యవస్థలో చోటుచేసుకుంటున్న హంగులు, ఆర్భాటాలు, ప్రచారాలు 'విగ్రహం పుష్టి- నైవేద్యం నష్టి' అనే సామెతను తలపిస్తున్నది. పిల్లల చదువులవలన తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోయశక్యం గాని విధంగా తయారైంది. చిన్న వయసు చదువుల పేరుతో నీరుగారిపోతున్నది. వ్యాపారంగా మారిన చదువుల వలన బాల్యం మొద్దుబారిపోతున్నది. నేటి చదువులు పుస్తకాలు మోయడానికి, బట్టీ పట్టి, ర్యాంకులు సాధించడానికే పరిమితం కావడం వలన ప్రతిభకు నిర్వచనం మారిపోయింది. ప్రపంచం విజ్ఞాన రంగంలో ఎంతో ముందుకు దూసుకుపోతున్నది. ఇతర గ్రహాలపై అన్వేషణ కొనసాగుతున్నది. భారతదేశం కూడా సూర్యచంద్రాదులపై పరిశోధనలు చేస్తున్నది. అంతరిక్షంలోను, అణు, సాంకేతిక రంగాల్లోను దేశం ముందుకు దూసుకుపోతుంటే, ఇంకా మన విద్యా వ్యవస్థలో పరిశోధనాత్మకతకు, సాంకేతికతకు తావివ్వకుండా కంఠస్థంతో విద్యార్థులు కాలం నెట్టుకురావడం దేనికి సంకేతం? కృత్రిమ మేధస్సు ఉగ్రూతలూగిస్తూ ఉరకలేస్తుంటే, సాంఘిక మాధ్యమాలు వీక్షకులకు ఊపిరి సలపనీయడం లేదు. అంతరిక్షంలో అద్భుతాలు జరుగుతున్నాయి. స్పేస్‌వాక్ చేసి అంతరిక్షయానంలో ఎదురైన ఆటంకాలను అవలీలగా జయించి విజేతగా భూమికి అడుగిడిన సునీతా విలియమ్స్ సాహసాన్ని చూశాం. అంతరిక్షంలోకి అడుగిడిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లాకు శుభాసీస్సులందించాం. విజ్ఞానం ఇంతగా వికసించి, గ్రహాంతరయానానికి దారులు వెదుకుతుంటే, ఇంకా మనం విద్యావ్యవస్థను మారుతున్న కాలానికి అనుగుణంగా మార్పులు చేసుకోలేక ఇబ్బందులుపడుతున్నాం. బట్టీ చదువులకు స్వస్తి చెప్పలేకపోతున్నాం.

ఇంకా మార్కులు, ర్యాంకులంటూ మూస పద్ధతిలోనే పయనిస్తున్నాం. బండెడు పుస్తకాలను విద్యార్థులకు అంటగట్టి, ఫీజుల పేరుతో మోయలేని ఆర్థిక భారాన్ని తల్లిదండ్రులనెత్తిన పెట్టడం భావ్యమా? మారుతున్న కాలానికి అనుగుణంగా చదువుల్లో గుణాత్మకమైన మార్పురావాలి. విద్యార్థుల భవిష్యత్తుకోసం ఉపాధ్యాయులు నిరంతరం శ్రమించాలి. విద్యాబోధనలో సులభమైన పద్ధతులు అందుబాటులోకి వచ్చాయి. వాటిని అందుకుని నాణ్యతా ప్రమాణాలగల విద్యను భావితరాలకు అందించాలి. విద్యార్థులకు ఉపాధ్యాయులకు మధ్య గల సంబంధం కేవలం తరగతి గదులకే పరిమితమయ్యే గురుశిష్యుల సంబంధం మాత్రమే కారాదు. విజ్ఞానాన్ని ప్రపంచం నలుచెరగులా వ్యాపింప చేసి, అభివృద్ధికి ఆలంబనగా ఉండాలి. ఉపాధ్యాయులు నవప్రపంచ నిర్మాతలు. విద్యార్థులకు మార్గ నిర్దేశకులు. విశ్వానికి వెలుగురేఖలు ఉపాధ్యాయులు. అజ్ఞానమనే అంధకారంనుండి విజ్ఞానమనే వెలుగువైపు పయనింప చేసే శక్తి కేవలం ఉపాధ్యాయులకే సాధ్యం. ప్రపంచ ప్రగతి సాధన ఉత్తమ విద్య ద్వారా మాత్రమే సాధ్యం. ఉత్తమ నాణ్యతా ప్రమాణాలను నెలకొల్పి, విద్యార్థుల్లో నైపుణ్యానికి ఉపాధ్యాయులు, విద్యావంతులు కృషి చేయాలి. కంఠస్థం చేయడం వలన కంఠశోష తప్ప ప్రయోజనం శూన్యం. దురదృష్టవశాత్తూ ఈనాటికీ ప్రపంచంలో చాలా మందికి విద్యావకాశాలు గగనకుసుమంలా మారాయి. కొన్నిదేశాల్లో స్త్రీలకు చదువుకునే స్వేచ్ఛ లేదు. మరికొన్ని దేశాల్లో కుటుంబాల ఆర్థిక స్తోమత సరిగా లేక, చదువుకునే అవకాశాలు మృగ్యమైపోతున్నాయి. బాలకార్మికులుగా, వీధిబాలల్లా మిగిలిపోతున్నారు. ఒకవైపు ఇలాంటి పరిస్థితులు తాండవిస్తుంటే మరొకవైపు నాణ్యత లేని విద్యవలన ఉద్యోగావకాశాలు సన్నగిల్లుతున్నాయి. నైపుణ్యం లోపించిన చదువులవలన ప్రపంచ ప్రగతి సాధ్యం కాదు. ఉత్తమ ప్రమాణాలు నెలకొల్పడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకంఉపాధ్యాయులు అంకితభావంతో కృషిచేసి, విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దాలి. విద్య ప్రాధాన్యతను పెంచే విధంగా సంస్కరణలు రావాలి.

నిజమైన విద్యకోసం పాటుపడాలి. సాంకేతిక రంగాన్ని చెడిపోవడానికే వినియోగించుకునే ధోరణిలో మార్పురావాలి. వాస్తవ ప్రపంచానికి దూరంగా, రంగుల లోకంలో విహరిస్తూ పెనుభారంగా తయారైన యువత చాలా ప్రమాదకరం. ఊహల్లో తేలియాడే ప్రపంచానికై ఉగ్రూతలూగుతున్న యువతను సంస్కరించాలి. తల్లిదండ్రుల దృక్పథంలో కూడా మార్పు రావాలి. తల్లిదండ్రులు ఒక స్థాయి వరకు తమ పిల్లలను తమ వద్దే పెరిగేటట్టు చూడాలి. బాహ్య ప్రపంచంలోని అనైతిక ధోరణులవలన కలిగే పర్యవసానాల గురించి తెలియచెప్పాలి. ఉపాధ్యాయులు కూడా తమ వృత్తి పట్ల అంకితభావం ప్రదర్శించాలి. భావితరాలను మేధాశక్తి సుసంపన్నులు తయారు చేయడంలో వారిపట్ల గురుతరమైన బాధ్యత ఉంది. ఉపాధ్యాయుల ఆలోచనల్లోనే నిజమైన దేశనిర్మాణం ఆధారపడి ఉంది. విద్య అనేది అత్యంత శక్తివంతమైన ఆయుధం. విద్య ద్వారా సాధించలేనిదంటూ ఏదీ లేదు. అలాంటి నాణ్యమైన విద్య దేశంలో ప్రతీ ఒక్కరికీ అందాలి. సక్రమమైన విద్యవలన విద్యావంతులు విభిన్నరంగాల్లో తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించి దేశాభివృద్ధిని శిఖరాగ్ర భాగంలో నిలబెట్టగలరు. ప్రపంచగతిని మార్చగలరు. మనిషి మానసిక ఎదుగుదలకు, వ్యక్తిత్వ వికాసానికి విద్య అవసరం. విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు రావాలి. విద్యార్థులను అన్నిరంగాల్లో నిష్ణాతులుగా తీర్చిదిద్దాలి. అప్పుడే మనం ఆశించిన నిజమైన దేశాభివృద్ధి, ప్రపంచాభివృద్ధి సాధ్యపడుతుంది. విద్యార్థులంతా చక్కని విద్యాసాధనతో విలువలతో కూడిన నవప్రపంచాన్ని సృష్టించాలి. వర్తమాన సమాజం తప్పుటడుగులేస్తున్నది. తప్పటడుగుల దశలో పిల్లలను సరిదిద్దకపోవడమే ఇందుకు కారణం. విద్యార్థులు ఉత్తమ పౌరులుగా రాణించాలంటే వారిలో విలువలను పెంపొందించాలి. 'సంపాదన కోసమే చదువు' అనే భ్రమను తొలగించాలి. ఆహ్లాదకరమైన కుటుంబ వాతావరణంలో పిల్లలు పెరగాలి. కుటుంబ వాతావరణం సరిగా లేకపోతే బాలల భవితవ్యం ఆగమ్యగోచరమవుతుందన్న సత్యం గ్రహించాలి.

## వాహనాల షెడ్ పరిశుభ్రంగా ఉండాలి: కమీషనర్ ఆర్వీ కర్ణన్





హైదరాబాద్, జులై 03: వాహనాల మరమ్మత్తుల షెడ్ పరిశుభ్రంగా ఉండాలని జీహెచ్ఎంసీ కమీషనర్ ఆర్వీ కర్ణన్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన కవడిగూడ వాహనాల మరమ్మతు షెడ్ ను పరిశీలించి వాహనాల మరమ్మతులు త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ఖైరతాబాద్ వాహన పార్కింగ్ షెడ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉండాలని ఆదేశించారు. మొబైల్ టాయిలెట్ వాహనాలను రిపేర్ చేసి వాడుకలోకి తేవాలన్నారు. అవసరమైన సమయంలో వాడుకునేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

కమీషనర్ వెంట అడిషనల్ కమీషనర్ ట్రాన్స్ పోర్ట్ రఘు ప్రసాద్, జోనల్ కమీషనర్ రవి కిరణ్, జూబ్లీహిల్స్ సర్కిల్ 18 ఈఈ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ ప్రారంభించిన హరితహారంతో పచ్చటి స్వర్గధామంలా తెలంగాణ

### బీఆర్ఎస్ ప్రభుత్వ కృషితో తెలంగాణలో పచ్చదనం పెరిగింది

### హరితహారంతో రానున్న రోజుల్లో మరిన్ని అద్భుతాలు

### ౧-బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



ఒక చిన్న మొక్క నిశ్శబ్దంగా అడవికి జన్మనిస్తుంది అనడానికి తెలంగాణలో విజయవంతమైన హరితహారం నిదర్శనమన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారక రామారావు. కేసీఆర్ ఆలోచనకు అనుగుణంగా జూలై 3, 2015న మొదలైన హరితహారంతో తెలంగాణ పచ్చని స్వర్గసీమగా మారిందన్నారు. రాబోయే తరాలకు అద్భుతమైన పరిసరాలను అందించాలన్న కేసీఆర్ సంకల్పం పదేండ్ల స్వల్పకాలంలోనే హరితహారంతో సాకారమైందన్నారు. ఓవైపు కాలుష్య కోరల్లో చిక్కుకుని ఊపిరాడని నగరాల దుస్థితి తెలంగాణకు రాకూడదన్నదే హరితహారం లక్ష్యమన్నారు కేటీఆర్. కేసీఆర్ నాయకత్వంలో ప్రారంభమైన హరితహారం లక్ష్యం ఒక మొక్కను నాటడమో లేదంటే ఒక వనాన్ని సంరక్షించడమో కాదన్న కేటీఆర్, తెలంగాణలోని ప్రతీ మూలను పచ్చదనంతో నింపడమే అన్నారు. ముఖ్యమంత్రిగా కేసీఆర్ చూపిన పట్టుదలతో రాష్ట్రంలో పచ్చదనం 24% నుండి 33%కి పెరిగిందన్నారు. 19,472 గ్రామ పంచాయతీలు, 143 మునిసిపాలిటీలు, కార్పొరేషన్లలో నర్సరీలు, ప్రకృతి వనాలను బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటుచేసిందని తెలిపారు. తమ ప్రభుత్వ కృషితో ఇవాళ తెలంగాణలో అటవీ విస్తీర్ణం 6.85 శాతం, చెట్ల విస్తీర్ణం 14.51 శాతం, పచ్చదనం 7.7 శాతం పెరిగిందన్నారు. మహత్తర ఆశయంతో కేసీఆర్ ప్రారంభించిన హరితహారం రాబోయే రోజుల్లో మరిన్ని అద్భుతాలకు కారణమవుతుందన్న నమ్మకం తనకు ఉందన్నారు కేటీఆర్.

## ప్రమాద బీమా పాలసీపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు

### అతివేగంగా, నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్ల జరిగిన ప్రమాదంలో మరణించిన వారికి బీమా కంపెనీలు పరిహారం చెల్లించాల్సిన అవసరం లేదు

న్యూ డిల్లీ జూలై 3: ప్రమాద బీమా పాలసీపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. అతివేగంగా, నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్ల జరిగిన ప్రమాదంలో మరణించిన వారికి బీమా కంపెనీలు పరిహారం చెల్లించాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. వివరాల్లోకి వెళ్తే..2014 జూన్ 18న కర్ణాటకలోని మల్లసంద్ర గ్రామానికి చెందిన ఎన్ఎస్ రవీష్ తన కుటుంబంతో కలిసి కారులో ప్రయాణిస్తున్నాడు. ఆ సమయంలో మలనహళ్లి సమీపంలో అతివేగం కారణంగా వాహనం అదుపు తప్పి రోడ్డుపై బోల్తా పడింది. ఈ ప్రమాదంలో రవీష్ అక్కడికక్కడే మరణించాడు. రవీష్ భార్య, కొడుకు, తల్లిదండ్రులు కలిసి రూ. 80 లక్షల బీమా పరిహారం కోరారు. అయితే, పోలీసులు దాఖలు చేసిన చార్జ్‌షీటులో అతను నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్లే ప్రమాదం జరిగిందని పేర్కొన్నారు. దీనిపై మోటార్ యాక్సిడెంట్ ట్రిబ్యునల్ కూడా కుటుంబానికి పరిహారం ఇవ్వడానికి నిరాకరించింది. తర్వాత, వారు కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. టైరు పేలినందువల్లే ప్రమాదం జరిగిందని తమ వాదనలు వినిపించారు. కానీ నిర్లక్ష్యంగా వాహనం నడిపినట్టు ఆధారాలు ఉండడంతో వారి వాదనలను కోర్టు తిరస్కరించింది. ఈ కేసు చివరకు సుప్రీంకోర్టుకు వెళ్లింది. జస్టిస్ పిఎస్ నరసింహ, జస్టిస్ ఆర్ మహాదేవన్‌ల ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించి.. నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రాణాలు కోల్పోయినవారి కుటుంబాలకు బీమా డబ్బులు రావని పేర్కొంది.

## బొగ్గారపు శరత్ చంద్ర ఆధ్వర్యంలో ఉచిత పుస్తకాలు పంపిణీ



హైదరాబాద్-నాంపల్లి- చైతన్యపురి జూలై 3 బీకాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొగ్గారపు శరత్ చంద్ర ఆధ్వర్యంలో చైతన్యపురి డివిజన్ ఇందిరా నగర్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉచిత పుస్తకాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగాఎంఎల్సి బొగ్గారపు దయానంద్ గుప్తా, టిజిఆర్డిసి చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి హాజరై విద్యార్థులకు పుస్తకాలు పంపిణి చేశారు. పాఠశాల భవన నిర్మాణం పనులను మధ్యలోనే నిలిపివేశారని ఉపాధ్యాయులు, స్థానిక కాంగ్రెస్ నేతలు దయానంద్ గుప్తా, రాంరెడ్డి ద్రుష్టికి తీసుకొని వెళ్లగా... ప్రభుత్వం ద్రుష్టికి సమస్యను తీసుకొని వెల్లి నిర్మాణ పనులు పూర్తి అయ్యేలా చేస్తామని వారు హామీ ఇచ్చారు. ప్రతి సంవత్సరం 50 వేల పుస్తకాలు పంపిణి చేస్తున్న శరత్ చంద్రను వారు అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు సురేందర్ రెడ్డి, శశిదర్ రెడ్డి, వెంకటేష్ చారి, రవి కేశవ్ నాయుడు, చిన్నా గౌడ్, చరణ్, అరుణ్, విజయ రంగ, బంటి తదితరులు పాల్గొన్నారు

## విదేశాల్లో మెడికల్ కోర్సు పూర్తిచేసిన విద్యార్థులపై పోలీసులతో దాడులు

### ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రశ్నించిన జగన్

అమరావతి జూలై 3: విదేశాల్లో మెడికల్ కోర్సు పూర్తిచేసిన విద్యార్థులపై పోలీసులతో దాడులు చేయిస్తారా అని చంద్రబాబును జగన్ ప్రశ్నించారు. ఎన్ఎంసీ ) గైడ్‌లైన్స్ ప్రకారం వాళ్లంతా ఇక్కడ ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేషన్ ఎగ్జామ్‌లో ఉత్తీర్ణులైన తరువాత, ఇక్కడే ఇంటర్న్‌షిప్ పూర్తిచేసినా, ఎందుకు పర్మినెంట్ రిజిస్ట్రేషన్ నంబర్ ఇవ్వడం లేదు అని నిలదీశారు. ఇది కేవలం ఒక ఫార్మాలిటీ అయినా, ఇది ఇవ్వకుండా ఎందుకు వేధిస్తున్నారు? ఇదేనా మీ పరిపాలన? మీరు చేస్తున్న తప్పులను ఎత్తిచూపితే వారిపై పోలీసులతో దాడులు చేయిస్తారా అని ప్రశ్నించారు. గడిచిన ఏడాది కాలంగా వారిపై వివక్ష చూపుతూ, ఇంటర్న్‌షిప్ పేరుతో దీర్ఘకాలం వెట్టిచాకిరి చేయించుకుంటూ, ప్రైవేటు మెడికల్ కాలేజీలకు లాభం చేకూర్చేలా, ఉద్దేశ పూర్వకంగా వీరికి పర్మినెంట్ రిజిస్ట్రేషన్ (పీఆర్) నంబర్ ఇవ్వకపోవడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. తమ పిల్లలను డాక్టర్లుగా చూడాలని తల్లిదండ్రులు అప్పులు చేసి, ఆస్తులు అమ్మి విదేశాలకు పంపిస్తే, ఆ పిల్లలు కష్టపడి చదువుకుని కోర్సులు పూర్తిచేశారు. అలాంటి వారిని అంటరాని వారిగాచూస్తూ, వారి కెరీర్‌ను నాశనం చేయడం ఎంతవరకు సమంజసం? వారిని నిరుత్సాహపరచాలన్నది మీ ప్లాన్‌లో భాగం కాదా అని నిలదీశారు. డాక్టర్లు కావాలనుకుంటున్న పిల్లలు విదేశాలకు వెళ్లి చదువుకునే ఇబ్బందుల్లేకుండా, ఇక్కడే, మన రాష్ట్రంలోనే, ప్రభుత్వరంగంలో 17 కాలేజీలను, వాటిద్వారా 2,550 సీట్లను తీసుకు వచ్చేలా మా ప్రభుత్వం పనులు చేసి, అందులో ఐదు కాలేజీలను ప్రారంభించిందని వైఎస్ జగన్ గుర్తుచేశారు. మిగిలిన కాలేజీలను కూడా పూర్తిచేసే స్థాయికి తీసుకువెళ్తే, చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిగా అడ్డుకున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సీట్లు కేటాయిస్తే, వాటిని వద్దు అన్న ప్రభుత్వం, దేశ చరిత్రలో మీది మాత్రమే కాదా అని మండిపడ్డారు. మీ అవినీతి కోసం స్కామ్‌లు చేస్తూ ఆ కాలేజీలను ప్రయివేటీకరించే కుట్ర చేస్తున్నారరని ఆగ్రహంవ్యక్తం చేశారు. పులివెందుల మెడికల్ కాలేజీకి ఎన్ఎంసీ కేటాయించిన సీట్లను కూడా వద్దు అంటూ తిరిగి లేఖ రాసి, విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేశారని మండిపడ్డారు. ఇప్పుడు దేశం కాని దేశం వెళ్లి అక్కడ ఖర్చులు తగ్గించుకుని, కష్టపడి కోర్సులు పూర్తిచేసి వస్తే, వారికి పీఆర్ నంబర్ ఇవ్వకుండా ఇబ్బందిపెడుతున్నారు. పైగా అడిగితే పోలీస్ స్టేషన్‌లో వేశారు. తల్లిదండ్రులపైనా, విద్యార్థులపైనా ఇంత పగ ఎందుకు చంద్రబాబూ అని ప్రశ్నించారు. ఇంటర్న్‌షిప్ పూర్తిచేసిన వారికి వెంటనే రిలీవింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని, ఎన్ఎంసీ గైడ్‌లైన్స్ ప్రకారం ఎఫ్ఎంజీ పరీక్షల్లో ఉత్తీర్ణులైన వీరికి వెంటనే పర్మినెంట్ రిజిస్ట్రేషన్ నంబర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## పద్మ అవార్డుల దరఖాస్తులకు ఆహ్వానం

2026 గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రకటించబడే దేశంలోని అత్యున్నత పౌర పురస్కారాలు అయిన పద్మ విభూషణ్, పద్మ భూషణ్ మరియు పద్మశ్రీ అవార్డులకు భారత ప్రభుత్వ హెూం మంత్రిత్వ శాఖ 15 మార్చి 2025 నుండి 31 జూలై 2025 వరకు నామినేషన్లను ఆహ్వానించింది. క్రీడా వర్గం కింద పైన పేర్కొన్న ప్రతిష్టాత్మక అవార్డుల కోసం క్రీడాకారుల నుండి నామినేషన్లు ఆహ్వానించబడ్డాయి మరియు క్రీడా వర్గం కింద పైన పేర్కొన్న ప్రతిష్టాత్మక అవార్డులకు దరఖాస్తు చేసుకోవడానికి https://awards.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించడం ద్వారా GOI జారీ చేసిన మార్గదర్శకాలను పరిశీలించాలని అభ్యర్థించారు – ఆన్‌లైన్ మోడ్ ద్వారా స్వీకరించబడిన నామినేషన్లు / సిఫార్సులు మాత్రమే పరిగణించబడతాయి.



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్ కు విచ్చేసిన ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ని తాజ్ కృష్ణ హెూటల్ లో మర్యాదపూర్వకంగా కలిసిన మంచిర్యాల శాసనసభ్యులు శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు , మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి శ్రీ కొక్కిరాల సురేఖ

RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in





04 జూలై 2025 శుక్రవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:30


# బీసీలా గురించి మాట్లాడటానికి కవితకు అర్హత లేదు
## టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్



**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:** రేపు లాల్ బహదూర్ స్టేడియంలో జరిగే కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుల సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐసిసీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే పాల్గొంటారు

గ్రామ మండల, జిల్లా అధ్యక్షులు మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు కార్పొరేషన్ చైర్మన్లు కలిపి దాదాపు 40 వేల మంది హాజరువుతారు

సామాజిక న్యాయ సమర భేరి పేరిట సభలో గ్రామ, జిల్లా, సీఎం,డిప్యూటి సిఎం, ఖర్గే గారు ప్రసంగిస్తారు

గ్రామ అధ్యక్షులకు ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు దిశా నిర్దేశం చేస్తారు

ఎమ్మెల్సీ కవిత ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు ఖర్గే లేఖ రాయడం విడ్డూరం

కవిత జాగృతి తరపున రాశారా? బిఆర్ ఎస్ తరపున రాశారా క్లారిటీ లేదు

మల్లికార్జున్ ఖర్గే కి ఎమ్మెల్సీ కవిత లేఖ రాయడం వింతగా, విచిత్రంగా ఉంది.

కవిత లెటర్ రాయడం నవ్వి పొదురు గాక నాకేమి సిగ్గు అన్నట్టు ఉంది.

10 ఏళ్ళు బీఆర్ ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఏం వెలగబెట్టారు

స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్లు తగ్గించింది కేసిఆర్ కదా

పదేళ్లలో బీసీల గురుంచి కవిత మాట్లాడినట్లు ఒక్క క్లిపింగ్ చూపించగలరా

రాజకీయ శూన్యంలో కవిత మనుగడ కోసం బీసీల జపం చేస్తున్నారు

బీసీలా గురించి మాట్లాడటానికి కవితకు అర్హత లేదు

ఎస్సీ, ఎస్టీ, బిసిలకు కాంగ్రెస్ పార్టీ అండ

స్థానిక సంస్థల తో పాటు విద్య ,వైద్య లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీ సొంతం

బీసీల గురుంచి కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ సమయంలో కవిత లిక్కర్ స్కాం లో జైల్లో ఊచలు లెక్కపెడుతున్నారు

నిరుద్యోగుల ఉసురు తగిలి బిఆర్ఎస్ అధికారం కోల్పోయింది

బీసీ బిల్లు చట్టం చేసి చట్ట బద్దత కోసం కేంద్రణక్కి

పదేళ్ల లో సాటి మహిళల గురుంచి కవిత ఏనాడైనా మాట్లాడారా

బనకచర్ల పై రేవంత్ చేసిన సవాల్ కి హరీష్ రావు సిద్ధమా

ఆ నాడు ఏపీ ప్రభుత్వ నేతలతో చెట్టా పట్టాలు వేసుకొని తిరిగింది మీరు కదా

రోజా ఇంట్లో చేపల పులుసు తిని నీటి వాటా విషయంలో కాంప్రమైజ్ అయింది మీరు కదా

బనకచర్ల విషయంలో అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు

రాష్ట్ర అధ్యక్షుడిగా బీసీ నాయకుడి నియమించలేని స్థితిలో బీజేపీ ఉండటం విచారకరం

సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం లాల్ బహదూర్ స్టేడియంలో తలపెట్టిన సామాజిక న్యాయ సమర భేరి సభను విజయవంతం చేయాలి

ఆస్తి పంపకాల వాట తెగిందా అని కవితని సూటిగా అడుగుతున్నారైతు భరోసా పేరిట 9 రోజుల్లో 9 వెలు కోట్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది

నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చాం

అన్ని వర్గాలను మోసం చేసిన బిఆర్యస్ పార్టీ కి ఓట్లు అడిగే అర్హత లేదు

ఏ రోకో చేసిన సరే..పదేళ్లు ఏం చేశారో చెప్పి రైల్ రోకో చేయండి

ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి స్టేట్మెంట్ విషయంలో క్రమ శిక్షణ కమిటీ పర్యవేక్షిస్తుంది

కిషన్ రెడ్డి - కేసిఆర్ మధ్య ఫేఫికాల్ బంధం మతతత్వ పార్టీ తో లౌకిక వాద పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీకి ఏం సంబంధం






**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్ కు చేరుకున్న ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ఘన స్వాగతం పలికిన ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంత్రులు, సీనియర్ నాయకులు






**రంగారెడ్డి జిల్లా మహేశ్వరం ఇండస్ట్రియల్ పార్క్‌లో మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ తయారీ యూనిట్ ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరైన మంత్రి శ్రీధర్ బాబు, పీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఉన్నతాధికారులు.**





# నిఘా నీడలో ఎమ్మెల్యేలు

విజయవాడ, జూలై 3, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు కొందరు ఎమ్మెల్యేలపై ఆగ్రహంతో ఉన్నారు. నాన్ సీరియస్ కేటగిరీలోని ఎమ్మెల్యే జాబితా రెడీ అవుతుంది. ప్రజాసమస్యలు పట్టించుకోకుండా ఎమ్మెల్యేగా బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించకుండా సొంత పనులపైనే దృష్టి పెడుతున్న ఎమ్మెల్యేల జాబితాను సిద్ధం చేస్తున్నట్లుసమాచారం. వారు నియోజకవర్గానికి దూరంగా వ్యాపారాలు ప్రధానంగా వ్యాపకం చేసుకుంటూ కాలం వెళ్ల దీస్తున్న ఎమ్మెల్యేలకు సీరియస్ వార్నింగ్ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారని సమాచారం. ఇప్పటికే పార్టీ రాష్ట్ర స్థాయి విస్తృత స్థాయి సమావేశంలో గైర్హాజరయిన ఎమ్మెల్యేలపై ఆగ్రహం వ్యక్తం చేసిన చంద్రబాబు నాయుడు యాభై మంది సమావేశానికి రాకపోవడానికి గల కారణాలను తెలుసుకుని వారిని వ్యక్తిగతంగా పిలిచి క్లాస్ పీకాలని నిర్ణయించారు. . కొందరు సమావేశానికి వచ్చి సంతకాలు చేసి వెళ్లడం కూడా చంద్రబాబు సీరియస్ అయ్యారు. పార్టీ అధినేతగా, ముఖ్యమంత్రిగా తాను సమావేశంలో ఎక్కువ సేపు సమావేశంలో గడిపితే కనీసం కూర్చునే ఓపిక లేని ఎమ్మెల్యేలను ఉపేక్షించడం అనవసరమని భావిస్తున్నారు. ఆధ్యాత్మక పర్యటనలకు, విదేశీ పర్యటనలకు వెళ్లడం మంచిదేనని, అయితే సమయం సందర్భం ఉండాలి కదా అని చంద్రబాబు నేతలను నిలదీసే అవకాశాలు కనిపిస్తున్నాయి. నేటి నుంచి తొలి అడుగు ఇంటింటికి కార్యక్రమం ప్రారంభం కానుండటం, నెల రోజుల పాటు ఈ కార్యక్రమం జరగుతుండటంతో ఇది పూర్తయిన తర్వాత వ్యక్తిగతంగా ఎమ్మెల్యేలను ఒక్కొక్కరిని పిలిచి క్లాస్ పీకే అవకాశాలు కనిపిస్తున్నాయి. . నాటా, అటా సభలకు ముందుగానే అమెరికా ప్రయాణం పెట్టుకున్న వారి విషయంలోనూ చంద్రబాబు ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలిసింది. అయితే దీంతో పాటు ఇంటింటికి తొలి అడుగు కార్యక్రమంలో ఎలా పాల్గొన్నారన్న దానిపై కూడా నివేదికలు తెప్పించుకునే అవకాశముంది. ఎమ్మెల్యేలు స్వయంగా ఇంటికి వెళుతున్నారా? లేక తమ అనుచరులును పంపుతున్నారా? అన్న దానిపై కూడా నివేదికలు ఎప్పటికప్పుడు కేంద్ర పార్టీ నుంచి నివేదికలు తెప్పించుకునే అవకాశాలున్నాయి. చంద్రబాబు పార్టీ పరమైన కార్యక్రమాలను నిర్లక్ష్యం చేస్తే సహించకూడదని నిర్ణయించుకున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ప్రజలకు అందుబాటులో ఉండని వారిని వదులుకునేందుకు కూడా సిద్ధమని చెబుతున్నారు. ఇప్పటికి ఏడాదే అయింది కాబట్టి.. హెచ్చరికలు జారీ చేస్తున్నారని.. సీరియస్ గా తీసుకోని వారి విషయంలో.. తర్వాత ఎంత ఒత్తిడి చేసినా ప్రయోజనం ఉండదని అంటున్నారు.

# బాలినేని ప్లాన్ ఏంటీ

ఒంగోలు, జూలై 3, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులు రెడ్డి వైసీపీకి రాజీనామా చేసి జనసేనలో చేరిపోయారు. అయితే తనకు పట్టున్న ఒంగోలు కార్పొరేషన్ కు చెందిన కార్పొరేటర్లను అయితే తనతో పాటు జనసేనలోకి తీసుకు వచ్చారు. అయితే మరికొందరు కీలక నేతలను పార్టీలోకి తీసుకు రావాలన్న ఆయన ఆలోచన మాత్రం కార్యరూపం దాల్చడం లేదని తెలిసింది. కానీ బాలినేని ఆలోచన వేరే విధంగా ఉందని అంటున్నారు. అందుకోసమే ఆయన మౌనంగా ఉన్నారని సమాచారం. బాలినేని శ్రీనివాసులు రెడ్డి జనసేనలోనే ఉండి వచ్చే ఎన్నికల్లో తన అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి సిద్ధమవుతున్నారని తెలిసింది.

బాలినేని శ్రీనివాసులు రెడ్డి తిరిగి వైసీపీలో చేరేందుకు మాత్రం సుముఖంగా లేరు జనసేనలోనే ఉండి తిరిగి ఒంగోలు నియోజకవర్గం నుంచి 2029 ఎన్నికల్లో పోటీ చేయడానికి ప్లాన్ సిద్ధం చేసుకుంటున్నారట. బాలినేని శ్రీనివాసులు రెడ్డి కాంగ్రెస్ లో ఉన్నప్పటి నుంచే ప్రకాశం జిల్లాను తన చెప్పు చేతల్లో పెట్టుకుని ఉన్నారు. నాడు పీసీసీ చీఫ్ గా, తర్వాత ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డికి సమీప బంధువు కావడంతో ఆయన చెప్పిందే మాట.. చేసిందే శాసనం అన్నట్లు ఉండేది. నాటి నుంచి 2019 ఎన్నికల వరకూ బాలినేని శ్రీనివాసులు రెడ్డి చెప్పిన వారికే టిక్కెట్లు దక్కేవి. అందుకే బాలినేని అందరు నేతలతో టచ్ లో ఉంటారు. వారు కూడా బాలినేని ప్రాపకం కోసం పాకులాడేవారు. అలాంటిది 2024 ఎన్నికల్లో ఓటమి తర్వాత బాలినేని వైసీపీకి రాజీనామా చేయడం, తర్వాత జనసేనలో చేరిపోవడం ఆశ్చర్యానికి గురి చేశాయి.. 2026 నాటికి నియోజకవర్గాల పునర్విభజన పూర్తవుతుంది. ప్రస్తుతం ఉన్న రిజర్వ్ డ్ నియోజకవర్గాలు జనరల్ కు మారే అవకాశముంది. ప్రస్తుతం ఒంగోలు టీడీపీ ఎమ్మెల్యేగా ఉన్న దామచర్ల జనార్థన్ కు బాలినేని శ్రీనివాసులు రెడ్డికి మధ్య పొసగడం లేదు. బాలినేనిని దామచర్ల శత్రువుగానే చూస్తారు. ప్రత్యర్థిగానే పరిగణిస్తానని దామచర్లజనార్ధన్ ఓపెన్ స్టేట్ మెంట్ ఇచ్చారు. జనసేనలో ఉన్న కీలక నేతలు కూడా దామచర్ల జనార్థన్ వెంట ఉన్నారు. దామచర్ల జనార్థన్ సొంత ఊరు కొండపి నియోజకవర్గంలో ఉంది. కొండపి ప్రస్తుతం రిజర్వ్ డ్ నియోజకవర్గంగా ఉంది. అక్కడ మంత్రి స్వామి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆ నియోజకవర్గంలో దామచర్ల కుటుంబానికి మంచిపట్టుంది. నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా కొండపి జనరల్ కేటగిరీగా మారితే దామచర్ల జనార్థన్ ను తెలుగుదేశం పార్టీ అక్కడకు పంపే అవకాశముంది. దామచర్ల జనార్థన్ కూడా తనకు ఒంగోలు కంటే కొండపి నియోజకవర్గం సేఫ్ అని ఖచ్చితంగా భావిస్తారని బాలినేని లెక్కలు వేసుకుంటున్నారు.

అప్పుడు తాను ఒంగోలు నియోజకవర్గం నుంచి జనసేన నుంచి పోటీ చేస్తే ఖచ్చితంగా గెలుస్తానని బాలినేని శ్రీనివాసులు రెడ్డి భావిస్తున్నారు. అందుకే ప్రస్తుతానికి సైలెంట్ గాఉండాలని జనసేన అధినేత పవన్ కల్యాన్ నుంచి సంకేతాలు రావడంతో ప్రస్తుతం హైదరాబాద్ నుంచి ఒంగోలుకు అప్పుడప్పుడు వచ్చి తన అనుచరులను కలిసి చర్చించి వెళుతున్నారు.

# కూటమిలో కుదుపు తప్పదా

విశాఖపట్టణం, జూలై 3,ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ నేతలు అసంతృప్తిగా ఉన్నారని అర్థమవుతుంది. తమను అస్సలు పరిగణనలోకి తీసుకోవడం లేదని భావిస్తున్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత తమను పట్టించుకోవడం లేదని గట్టిగా విశ్వసిస్తున్నట్లుంది. కూటమి ధర్మాన్ని సక్రమంగా పాటించలేదన్న అభిప్రాయం ఎక్కువ మందిలో వ్యక్తమవుతుంది. బీజేపీ నేతలు అసహనం బహిరంగ వేదికలపైన కూడా వినిపిస్తుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భర్తీ అయిన నామినేటెడ్ పదవుల విషయంలోనూ బీజేపీకి అన్యాయం జరుగుతుందని, అదేమంటే తమను తక్కువ ఓటింగ్ శాతం ఉన్న పార్టీగా టీడీపీ పరిగణించడం ప్రధాన కారణంగా కమలం పార్టీ నేతలు చూస్తున్నారు. మొన్నటి ఎన్నికల్లో బీజేపీ మద్దతు లేకపోతే గెలుపు సాధ్యమయ్యేదా? అన్నది పునరాలోచించుకోవాలని కోరుతున్నారు. నామినేటెడ్ పదవుల కోసం తమ పార్టీ కోసం, కూటమి గెలుపు కోసం కష్టపడిన కార్యకర్తలు, నేతలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నా బలం లేదన్న సాకుతో తమకు ఒకటి అరా పోస్టులు ఇవ్వడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఇక ముఖ్యమైన నిర్ణయాల్లో కూడా తమ పాత్ర లేకపోవడాన్ని వారు జీర్ణించుకోలేక పోతున్నారు. కూటమిలో కేవలం టీడీపీ, జనసేన లు మాత్రమే డామినేట్ చేస్తున్నాయని, తమను అస్సలు మిత్రపక్షంగా కూడా పరిగణనలోకి తీసుకోవడం లేదని భావిస్తున్నారు. నేతలు బహిరంగ వేదికలపై బరస్ట్ అవుతున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా మాధవ్ ప్రమాణ స్వీకారం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు సంచలన కామెంట్స్ చేశారు. బీజేపీ ఓటు బ్యాంకు ఐదు శాతం ఉందని అనడమేంటని, ఇది దారుణమని అన్నారు. బీజేపీ కనుక కూటమిలో ఉండకపోతే పరిస్థితులు ఎలా ఉండేవో రాష్ట్ర ప్రభుత్వానికి తెలియ చెప్పాల్సిన అవసరం ఉందని విష్ణుకుమార్ రాజు కూటమిలో కొంత ఇబ్బందికరమైన పరిస్థితులు నెలకొనేలా చేశాయి. వచ్చే ఏడాది కార్పొరేషన్, మున్సిపాలిటీలు, పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయని అందులో బీజేపీకి ఐదు శాతం కేటాయిస్తామని చెబితే కుదరదని తేల్చిచెప్పారు. దశాబ్దాలుగా కష్టపడుతున్న నాయకులకు సీటు విషయంలో ఎగనామం పెట్టడం కుదరదని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు స్పష్టం చేశారు. ఇది కూటమి పార్టీలో చర్చనీయాంశమైంది.

## కర్ణాటకను భయపెడుతున్న హార్ట్ ఎటాక్

బెంగళూరు, జూలై 3 కర్ణాటకలో గుండెపోటు మరణాలు కలకలం రేపుతున్నాయి. ముఖ్యంగా యువత గుండెపోటుతో మృతి చెందడం ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో సీఎం సిద్ధరామయ్య స్పందించి, కారణాలు తెలుసుకునేందుకు కమిటీని ఏర్పాటు చేశారు. డాక్టర్ రవీంద్రనాథ్ నేతృత్వంలోని కమిటీ పది రోజుల్లో నివేదిక ఇవ్వనుంది. కొవిడ్ టీకాల ప్రభావం, ఇతర ఆరోగ్య సమస్యలపై అధ్యయనం చేయనున్నారు. ప్రజారోగ్యం కోసం ప్రభుత్వం 'హృదయ జ్యోతి', 'గృహ ఆరోగ్య' పథకాలను అమలు చేస్తోంది. పూర్తి వివరాలు మీ కోసం...కర్ణాటకను హార్ట్ ఎటాక్ భయపెడుతుంది. గత కొన్ని రోజులుగా వరుసగా యువత గుండెపోటుతో మృతి చెందడం స్థానికంగా కలకలం రేపుతుంది. కర్ణాటక యువతలో పెరుగుతున్న గుండెపోటు మరణాల పట్ల ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధ రామయ్య ఆందోళన వ్యక్తం చేశారు. వీటికి కారణాలు గుర్తించి.. ఈ సమస్య పరిష్కారం కోసం ఒక కమిటీని కూడా నియమించారు. గత నెలలో అనగా జూన్‌లో ఒక్క హసన్ జిల్లాలోనే ఇరవై మందికి పైగా గుండెపోటు కారణంగా మరణించడం చర్చనీయాంశంగా మారింది. మంగళవారం నాడు కూడా 27 ఏళ్ల సంజయ్ అనే యువకుడు గుండెపోటుతో చనిపోయాడు.ఈ గుండెపోటు మరణాలకు గల కారణాలు, ఇందుకు పరిష్కారం చూపాలంటూ సీఎం సిద్ధ రామయ్య జయదేవ హృద్రోగ ఆసుపత్రుల డైరెక్టర్ డాక్టర్ రవీంద్రనాథ్‌ను ఆదేశించారు. ఆయన నేతృత్వంలో ఉన్నతస్థాయి కమిటీని నియమించారు. పదిరోజుల్లో నివేదిక ఇవ్వాలని సీఎం ఆదేశించారు. దీని గురించి ఎక్స్ వేదికగా సిద్ధ రామయ్య పోస్ట్ చేశారు. యువకుల్లో ఆకస్మిక మరణాలపై సమగ్ర అధ్యయనం చేయాలని ఫిబ్రవరిలోనే ఆదేశాలు జారీ చేశామని సీఎం సిద్ధరామయ్య ఈ సందర్భంగా తెలిపారు. గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారిని పరీక్షించి, సమస్యలను విశ్లేషించాలని కమిటీకి సూచించారు.కొవిడ్ టీకాల ప్రభావం, గుండె సంబంధిత సమస్యలపై అధ్యయనం కొనసాగుతోందని సీఎం వెల్లడించారు. హసన్ జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఆకస్మిక మరణాల వెనుక గల కారణాలను గుర్తించి.. వాటిని నివారించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ సమస్యలను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని బీజేపీ నేతలపై ఆయన మండిపడ్డారు. ప్రజారోగ్యాన్ని పరిరక్షించేందుకు తమ ప్రభుత్వం హృదయ జ్యోతి, గృహ ఆరోగ్య వంటి పథకాలను అమలు చేస్తోందన్నారు.యువత, అమాయక ప్రజల జీవితాలు తమకు చాలా ముఖ్యమని సీఎం సిద్ధరామయ్య ఈ సందర్భంగా స్పష్టం చేశారు. హసన్ జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఈ తరహా ఆకస్మిక మరణాల వెనుక ఉన్న అసలు కారణాలను గుర్తించడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. వాటిని నివారించడానికి కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.డాక్టర్ రవీంద్రనాథ్ మార్గదర్శకత్వంలోని నిపుణుల కమిటీ నివేదిక ఆధారంగా తగిన చర్యలు తీసుకుంటామని సీఎం తెలిపారు. ఛాతిలో నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు ఉంటే వెంటనే దగ్గరలోని ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిర్లక్ష్యం చేయకుండా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కర్ణాటకలో ఒక్కసారిగా ఇన్ని గుండెపోటు మరణాలు నమోదు కావడం పట్ల జనాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# సిద్ధార్థ కౌశల్ రాజీనామా వెనుక...

గుంటూరు, జూలై 3, ఆంధ్రప్రదేశ్ ఐపీఎస్ సిద్ధార్థ్ కౌశల్ స్వచ్ఛంద పదవి విరమణకు దరఖాస్తు చేశారు. యువ ఐపీఎస్ అధికారి అని కౌశల్ వీఆర్ఎస్ కు దరఖాస్తు చేయడంతో వైసీపీ నేతలు ప్రభుత్వ వేధింపుల కారణంగానే రాజీనామా చేస్తున్నట్లుగా ప్రచారం ప్రారంభించారు. దీంతో సిద్దర్థ కౌశల్ ఓ లేఖ విడుదల చేశారు. స్వచ్ఛంద పదవీ విరమణ చేయాలనే తన నిర్ణయం వ్యక్తిగత కారణాలు, దీర్ఘకాలిక లక్ష్యాలు, అలాగే కుటుంబ ప్రాధాన్యతల కారణంగా వీఆర్ఎస్ నిర్ణయం తీసుకున్నాననిప్రకటించారు. వేధింపులు లేదా ఇతర బలవంతం కారణంగా తన రాజీనామా జరిగిందనే ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు, అలాంటి వాదనలను "నిరాధారమైనవి, తప్పుదారి పట్టించేవి" అని ఆయన స్పష్టం చేశారు. సిద్ధార్థ కౌశల్ తన సర్వీసు విషయంలో సంతృప్తిగా ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో తన పదవీకాలాన్ని తన జీవితంలో "అత్యంత సంతృప్తికరమైన , సుసంపన్నమైన ప్రయాణం" అని పేర్కొన్నారు. సిద్ధార్థ కౌశల్ 2000 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. ఆయన సర్వీసులో కేవలం పదిహేనేళ్లు మాత్రమే అయ్యాయి. కృష్ణ, ప్రకాశం వంటి పలు జిల్లాల్లో ఎస్పీగా పని చేస్తున్నారు. ప్రస్తుతం డీజీపీ ఆఫీసులో అడ్మిన్ ఎస్పీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ప్రభుత్వం మారిన తర్వాత కూడా ఆయనకు పోస్టింగులు దక్కాయి. ఆయనపై ఎలాంటి విచారణలు జరగడలేదు. ఆరోపణలు కూడా లేవు. టీడీపీ నేతలు కూడా ఆయనపై ఎలాంటి ఆరోపణలు చేయలేదు. అయితే వైఎస్ఆర్‌సీపీ హయాంలో పలువురు ఐపీఎస్ అధికారులు నిబంధనలను అతిక్రమించి.. టీడీపీ నేతలపై తప్పుడు కేసులు పెట్టారని,అలాంటి వారిని వదిలేది లేదని టీడీపీ నేతలు చెబుతున్నారు. ఏడాది నుంచి చాలా మంది ఐపీఎస్‌లకు పోస్టింగులు దక్కలేదు. ఇంటలిజెన్స్ చీఫ్ గా పని చేసిన సీతారామాంజనేయులు జైలుకు వెళ్లాల్సి వచ్చింది. సినీ నటి జత్వానీ కేసులో పలువురు ఐపీఎస్‌లు జైలుకు వెళ్లాల్సి ఉండగా.. ప్రభుత్వం చూసీ చూడనట్లుగా వ్యవహరించడంతో వారు ప్రస్తుతానికి బయటే ఉన్నారు. అయితే వారికి పోస్టింగులు లభించలేదు. ఇలాంటి వారి జాబితాలో సిద్ధార్థ కౌశల్ ఎప్పుడూ లేరు. ఐపీఎస్ గా ఆంధ్రప్రదేశ్ లో పని చేయడం కన్నా.. ఢిల్లీలో కుటుంబంతో ఉండాలని.. ఆయన కుటుంబం ఒత్తిడి చేసినట్లుగా చెబుతున్నారు. కార్పొరేట్ సంస్థలో మంచి పోస్టింగ్ లభించడంతో ఆయన వీఆర్ఎస్ నిర్ణయం తీసుకున్నారని చెబుతున్నారు. ఏపీ ప్రభుత్వానికి, సీనియర్లకు, సహచరులకు, జూనియర్లకు, మరియు తనకు సేవ చేసే అవకాశం ఇచ్చిన ప్రతి పౌరుడికి కృతజ్ఞతలు తెలిపారు. తమ మద్దతుతోనే తాను ఈ స్థితికి చేరినట్టు పేర్కొన్నారు.ముందుకు సాగుతున్న తాను, సమాజానికి కొత్త రీతుల్లో సేవ చేయాలని, కృతజ్ఞత, స్పష్టత, దృఢ సంకల్పంతో ముందుకు వెళ్లాలని తన సంకల్పాన్ని తెలియజేశారు. సిద్ధార్థ కౌశల్ దాదాపు నెల రోజులుగా విధులకు హాజరుకావడం లేదు. గతంలో కృష్ణా, ప్రకాశం, వైఎస్సార్ జిల్లాల్లో ఎస్పీగా ఆయన కీలక బాధ్యుతలు నిర్వర్తించారు. వీఆర్ఎస్‌ను ప్రభుత్వం ఆమోదించిన తరువాత ఢిల్లీలో కార్పొరేట్ కంపెనీలో చేరాలని భావిస్తున్నట్టు టాక్.

# సీనియర్లకు చెక్...

నెల్లూరు, జూలై 3, వైసీపీ యూత్ వింగ్ మీటింగ్ లో జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలో తాను పాదయాత్ర చేపట్టబోతున్నానని, అప్పుడు అందర్నీ ప్రత్యేకంగా కలుస్తానన్నారు. యూత్ వింగ్ నేతల అంతిమ లక్ష్యం ఎమ్మెల్యే కావడం అని ఉద్బోధించారు. జనంలోకి వెళ్లి, జనంతో మమేకమై స్థానికంగా బలపడాలన్నారు, సోషల్ మీడియాని వాడుకోవాలన్నారు. ఒకరకంగా ఇటీవల కాలంలో జగన్ పెట్టిన అన్ని మీటింగుల్లోకి ఇదే కాస్త ఆసక్తికరంగా ఉంది. మిగతా నేతలతో మొక్కుబడిగా మాట్లాడి ముగించిన జగన్, యువ నేతలతో మాత్రం పార్టీ భవిష్యత్ ప్రణాళికలు వివరించారు. వచ్చే ఎన్నికల్లో జగన్ సీనియర్లకు చెక్ పెడతారనే భావన కలిగించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే రాజకీయాల్లో ఎదుగుదలకు మంచి అవకాశం ఉంటుందని యువనేతలకు చెప్పారు జగన్. "ఎదగడం మీ చేతుల్లో ఉంది. మిమ్మల్ని పెంచడం నా చేతుల్లో ఉంది" అని వారిలో ధీమా కల్పించారు. గతంలో తాను పార్టీ పెట్టినప్పుడు అందరూ కొత్తవాళ్లే ఉన్నారని, తనని నమ్మి తనతో నడిచినవారంతా ఉప ఎన్నికల్లో గెలిచారన్నారు జగన్. సీనియర్లకు చెక్.. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు సీనియర్ నేతల ప్రవర్తన ఒకలా ఉంది, అధికారం కోల్పోయిన తర్వాత చాలామంది సైలెంట్ అయ్యారు. పెద్దిరెడ్డి, పేర్ని నాని, అంబటి వంటి ఒకరిద్దరు నేతలు మాత్రం హడావిడి చేస్తున్నారు. మిగతా చాలామంది నేతలు నియోజకవర్గాల్లో ఉండి కూడా, ప్రజల వద్దకు వెళ్లడం లేదు. పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా లేరు. వారి వ్యవహార శైలి జగన్ కు నచ్చడం లేదని తెలుస్తోంది. అధికారంలో ఉన్నప్పుడు సీనియర్లకు పెద్దపీట వేసినా, ప్రస్తుతం వారు పార్టీకోసం ఉపయోగపడటం లేదు అని డిసైడ్ అయ్యారు జగన్. అందుకే పార్టీకి కొత్త రక్తం ఎక్కించేందుకు సిద్ధమయ్యారు. తొలి అడుగు యూత్ అధ్యక్షుడిగా వేయాలని, చివరి అడుగు ఎమ్మెల్యే కావడం అని చెప్పారు జగన్. వైయస్ఆర్ సీపీలో నియోజకవర్గ యూత్ అధ్యక్షుడిగా మొదటి అడుగు వేయండి.. ఎమ్మెల్యేగా పార్టీలో మీ చివరి అడుగు పడుతుంది టార్గెట్ 2029. టీడీపీలో కూడా సీనియర్లకు అవకాశాలు తగ్గాయనే చెప్పాలి. మంత్రి మండలి కూర్పులో సీనియర్లతో పాటు, యువనేతలకు కూడా పెద్దపీట వేశారు సీఎం చంద్రబాబు. ఒకరకంగా యువ నాయకులను తనతో కలుపుకొని వెళ్తున్నారు లోకేష్. వైసీపీలో ఆ పరిస్థితి ఇప్పటి వరకు లేదు. సీనియర్లతోనే జగన్ మాట్లాడుతున్నారు, వారితోనే మీటింగ్ లు పెడుతున్నారు, వారికే అన్ని బాధ్యతలు అప్పగించారు. కానీ ఇటీవల ఆయన వైఖరి మారినట్టుంది. సీనియర్లకు చెక్ పెట్టేందుకు డిసైడ్ అయిన జగన్, యువ నాయకత్వానికి తాజా మీటింగ్ లో భరోసా ఇచ్చారు. ఈరోజు యువనాయకులంతా రేపటి ఎమ్మెల్యేలు అంటూ వారిలో ఆశ కల్పించారు. 2029లో గట్టి పోటీ ఇవ్వాలంటే సీనియర్లు సరిపోరని, యువ నాయకత్వంతోనే ఆ పని అవుతుందని గ్రహించారు జగన్. సీనియర్ నాయకులు ప్రెస్ మీట్లు పెట్టి విమర్శించే లోపు, యువ నాయకులు సోషల్ మీడియాలో హడావిడి చేయగలరు. ఆ తేడాని సరిగ్గా ఉపయోగించుకోవాలని డిసైడ్ అయ్యారు జగన్. మరి యువ నాయకత్వంలో కూడా వారసులకే అవకాశాలు ఉంటాయా, ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా వచ్చి నిలదొక్కుకున్నవారిని పార్టీలో ఎదగనిస్తారా అనేది వేచి చూడాలి

# నోటిఫై భూ సమీకరణ పథకం నిబంధనలు-2025

విజయవాడ, జూలై 3, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత భూ సమీకరణ పథకం (రూపకల్పన, అమలు) నిబంధనలు-2025ను నోటిఫై చేసింది. ఈ నిబంధనలు నవశక రాజధాని అమరావతిని నిర్మించడానికి భూమిని సేకరించే ప్రత్యేక పద్ధతిని నియంత్రిస్తాయి. ఈ నిబంధనలు 'రాజధాని ప్రాంతానికి' వర్తిస్తాయని, అయితే 'రాజధాని నగరం' ప్రాంతానికి మాత్రం ఆంధ్రప్రదేశ్ రాజధాని నగర భూ సమీకరణ పథకం (రూపకల్పన, అమలు) నిబంధనలు-2015 వర్తిస్తాయని పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ తెలిపారు."ప్రభుత్వ సంకల్పం మేరకు 'ప్రజా రాజధాని'ని నిర్మించడానికి, అలాగే విమానాశ్రయాలు, నౌకాశ్రయాలు, ఇతర అవసరమైన అన్ని మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను నిర్మించడానికి, భూసేకరణ యంత్రాంగాన్ని స్వచ్ఛంద పథకంగా రూపొందించాం" అని కుమార్ ఒక ప్రభుత్వ ఉత్తర్వు లో పేర్కొన్నారు. ఇది భూయజమానులు, ప్రభుత్వం/అధికార సంస్థ మధ్య పరస్పర ఏకాభిప్రయంపై ఆధారపడి ఉంటుందని కుమార్ తెలిపారు. భూసేకరణలో ఇది ఒక ప్రత్యేక పద్ధతి అని, దీనికి 'భూ సమీకరణ పథకం' అని పేరు పెట్టారని ఆయన అన్నారు.'భూ సమీకరణ పథకం' నిబంధనలు ప్రభుత్వం అమరావతి, మంగళగిరి, తాడేపల్లి, గుంటూరు, విజయవాడలను కలిపి 'మెగా సిటీ'గా మార్చాలని యోచిస్తున్న సమయంలో వచ్చాయి. ఈ ప్రయత్నం ద్వారా ఇప్పటికే అమరావతి కోసం ప్రభుత్వం వద్ద ఉన్న 54,000 ఎకరాలకు అదనంగా మరో 40,000 ఎకరాల భూమిని సేకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అమరావతిలో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మించాలని ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. 'భూ సమీకరణ పథకం' రాజధాని ప్రాంత అభివృద్ధి కోసం రూపొందింది. ఇందులో రైతులు, యజమానులు లేదా యజమానుల బృందం యాజమాన్యంలోని భూములను ఒక అభివృద్ధి పథకం కింద అధికార సంస్థ ఏకీకృతం చేస్తుంది. సమీకరణ పథకం' అనేది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ద్వారా రూపొందిన మెరుగైన పథకం. 2013 నాటి భూసేకరణ, పునరావాసం, పునర్నిర్మాణ చట్టంలోని సెక్షన్లు 107, 108 కింద ఇది సాధ్యమైంది."ఈ పథకం విస్తృత లక్ష్యం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నివాసయోగ్యమైన, సుస్థిరమైన రాజధాని ప్రాంత నిర్మాణంతో ప్రభావితమైన కుటుంబాలకు, అలాగే రాజధాని ప్రాంతంలోని రైతులు, భూయజమానులకు న్యాయం చేయడం. మెరుగైన పరిహారం పొందడానికి, రాష్ట్ర అభివృద్ధి ప్రక్రియలో వారిని భాగస్వామ్యం చేయడానికి కూడా ఇది ఉద్దేశించింది" అని ముఖ్య కార్యదర్శి అన్నారు. భాగస్వాములైన భూయజమానులకు పునర్నిర్మించిన ప్లాట్‌తో పాటు అభివృద్ధి చేసిన మౌలిక సదుపాయాలు, ఇతర ప్రయోజనాలతో సరసమైన పరిహారం లభించేలా ఈ పథకం రూపొందిందని కుమార్ వివరించారు.

## మీ సేవలో మరిన్ని సేవలు

హైదరాబాద్, జూలై 3, తెలంగాణ సర్కార్ మరో గుడ్ న్యూస్ చెప్పింది. మీసేవా ద్వారా మరో రెండు సరికొత్త సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది. మ్యారేజ్ సర్టిఫికేట్ తో పాటు మార్కెట్ వాల్యూ సర్టిఫికెట్ ను మీసేవా ద్వారా పొందే అవకాశాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. డిజిటల్ గవర్నెన్స్‌లో తెలంగాణ సర్కార్ మరో అడుగు ముందుకేసింది. ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేసే లక్ష్యంతో మీ-సేవా కేంద్రాల ద్వారా వివాహ రిజిస్ట్రేషన్‌తో పాటు భూముల మార్కెట్ వాల్యూ సర్టిఫికెట్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. జూన్ 30వ తేదీ నుంచే ఈ 2 కొత్త సేవల కోసం స్లాట్ బుకింగ్ వ్యవస్థ అందుబాటులోకి వచ్చింది. గతంలో మ్యారేజీ సర్టిఫికెట్ ను సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ వద్దకు వెళ్లి అప్లికేషన్ చేసుకోవాల్సి వచ్చేది. ప్రస్తుతం ఆ సమస్య లేకుండా నేరుగా మీసేవా ద్వారానే అప్లయ్ చేసుకోవచ్చు.తాజా సేవల్లో భాగంగా?. మ్యారేజ్ సర్టిఫికేట్ పొందడానికి రూ. 200 రుసుముతో మీసేవా కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవచ్చు. ఆ తర్వాత వధూ వరుల మ్యారేజీ ఫోటోలు, ఆధార్ కార్డులు, వయస్సు ధ్రువీకరణ పత్రాలు, ముగ్గురు సాక్షుల ఆధార్ వివరాలు తప్పనిసరిగా సమర్పించాలి. ఈ పత్రాలన్నీ అప్‌లోడ్ చేసి వాటిని పరిశీలించిన తర్వాత అధికారులు వివాహ ధ్రువీకరణ పత్రాన్ని జారీ చేస్తారు.మరోవైపు ల్యాండ్ మార్కెట్ వాల్యూకి సంబంధించిన సేవలను కూడా మీసేవా ద్వారా పొందవచ్చు. దరఖాస్తులో జిల్లా, గ్రామం వంటి వివరాలను సమర్పించాల్సి ఉంటుంది. ఈ దరఖాస్తులను సంబంధిత సబ్- రిజిస్ట్రార్ కార్యాలయం 24 గంటల్లోనే పరిశీలించి మార్కెట్ వాల్యూ సర్టిఫికెట్‌ను జారీ చేస్తారు.మార్కెట్ వాల్యూ సర్టిఫికెట్లు మీసేవాలో అందుబాటులోకి రావటంతో రియల్ ఎస్టేట్ తో పాటు క్రయవిక్రయాలు జరిపే వారికి సులభంగా ఈ ధ్రువపత్రాన్ని పొందే అవకాశం లభించినట్లు అయింది.ఇప్పటికే మీసేవా ద్వారా పలు సేవలు అందుబాటులో ఉన్న సంగతి తెలిసిందే.తాజాగా వచ్చిన ఈ రెండు కొత్త సేవలతో ప్రజలకు మరింత లబ్ధి చేకూరనుంది.

# రెడ్ బుక్ లో నెక్స్ట్ ఎవరు...

తిరుపతిచ జూలై3, ఎట్టకేలకు వల్లభనేని వంశీకి బెయిల్ దొరికింది ...140 రోజుల జైలు జీవితానికి మోక్షం లభించింది ...అయితే ఇప్పుడే వంశీని జైలు జీవితం విడిపోతుందా! లేక ఇంకేమైనా ఈ కథలో టెస్టులు ఉంటాయా? అన్న ప్రశ్నలు ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో ఉన్నాయి. అయితే అనవసరంగా నోరు పారేసుకుని, రెడ్ బుక్ బాధితులుగా మారిన అనేక మంది ,ఇప్పటికే కారాగారంలో ఊసలు లెక్కపెట్టి వచ్చారు.... అందులో సినిమా రంగానికి చెందినవారు, పత్రికారంగానికి చెందినవారు, రాజకీయ రంగానికి చెందినవారు అన్న తేడా లేకుండా, ఎవరీ లెక్కలు వాళ్ళకి అప్పజెప్తుంది రెడ్బుక్ ....అయితే అందరికన్నా అగ్ర తాంబూలం ఈ రెడ్ బుక్కులో ఎవరికి అందబోతుంది ....ఇప్పటికీ రేట్ బుక్ లో మొదటి పేజీ మాత్రమే చూస్తున్నారని చెబుతున్న టిడిపి కార్యకర్తల మాటల్లో ఆంతర్యం ఏంటి ? రెడ్ బుక్ లో తదుపరి పేజీల్లో ఎవరెవరి పేర్లు పొందుపరిచి ఉన్నాయి.

నోరు మంచిదైతే ఊరు మంచిదవుతుంది ...అనే సామెత ఉంది ....పెద్దవాళ్లు ఊరికే అనలేదా మాట ...ఎక్కడైతే అనవసరంగా నోరు పారేసుకుంటామమో ,అక్కడ మన ఉనికికే ప్రమాదం ఏర్పడుతుంది... అని పెద్దలు ముందే గమనించబట్టి ఈ సామెతలు కనిపెట్టి ఉంటారు.... అయితే ఇటీవల రాజకీయాల్లో ఈ మాటను ఎవరు వినడం లేదు సరి కదా, పెడ చెవిన పెడుతున్నారు ... దీంతో వాళ్లు వీళ్ళు అని తేడా లేకుండా, ప్రతి ఒక్కరు సమస్యల్లో ఇరుకుంటున్నారు .. అలాంటి బాపతే గడిచిన కొన్నాళ్లుగా తెలుగు రాష్ట్రాల్లో జైలలో కాలక్షేపం చేస్తున్న నాయకులు... మాజీ ఎంపీ నందిగం సురేష్, సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాస్, సినీ నటుడు పోసాని కృష్ణమురళి, బోరుగడ్డ అనిల్ కుమార్, ఇప్పుడు తాజాగా 140 రోజులు జైలు జీవితానికి బెయిల్ తీసుకున్న వల్లభనేని వంశీ,,, వీరంతా వేరే వేరే కేసుల్లో జైలు జీవితం అనుభవించిన దీనంతటి సారాంశం అధికారంలో ఉన్నప్పుడు నోరు పారేసుకున్నారు అన్న విషయం తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలకు తెలియంది కాదు.... అయితే ఇప్పటికీ వల్లభనేని వంశీ జైలు జీవితం కథకు ఫుల్ స్టాప్ పడినట్లేనా లేక ఇతర వ్యవహారాల్లో మళ్ళీ శ్రీకృష్ణ జన్మస్థానం వల్లభనేని వంశీని వెంటాడుతుందా అన్న ప్రశ్న కూడా ఉంది.ఒక్క వల్లభనేని వంశీ నే కాదు,... ఎవరైతే గతంలో నోరు పారేసుకున్నారు వాళ్ళందరికీ శ్రీకృష్ణ జన్మస్థానం రుచి చూపించాలని ప్రయత్నం అయితే గట్టిగానే జరుగుతుంది ....అలాంటప్పుడు ఒళ్ళు ,నోళ్ళు దగ్గర పెట్టుకొని మసులుకోవాలన్న హెచ్చరికలు కూడా వినపడుతున్నాయి... ఈ హెచ్చరికలు విషయం పక్కనపెడితే, ఇప్పుడు రెడ్ బుక్ లోని మొదటి పేజీ నడుస్తుంది ....ఈ రెడ్బుక్ లోని మొదటి పేజీలో ఇంకెన్ని పేర్లు ఉన్నాయి? చివరి పేజీకి వచ్చేసరికి ఎంతమంది నాయకులు జైల్లో మగ్గాల్సి వస్తుంది అన్న చర్చ కూడా జరుగుతుంది ....ఇక తాజాగా వినిపిస్తున్న పేర్లు టిడిపి వర్గాల్లో ఆసక్తి రేకెత్తిస్తుంది... టిడిపి సోషల్ మీడియాలో కొందరి వైసీపీ నాయకుల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి....సీదిరి అప్పలరాజు నుండి ,కొడాలి నాని వరకు ఆ లిస్టులో పేర్లు సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నాయి. అందులో ప్రముఖంగా వినిపిస్తున్న పేర్లు, సీదిరి అప్పలరాజు , రాంగోపాల్ వర్మ ,శ్రీరెడ్డి మాజీ మంత్రులు,పేర్ని నాని , జోగి రమేష్, అంబటి రాంబాబు విడదల రజిని , మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ లాంటి వారి పేర్లు రెడ్ బుక్ లో ప్రముఖంగా ఉన్నట్లు చర్చ జరుగుతుంది.... అయితే ఇందులో ఇప్పటికే కొంతమందికి,కొన్ని కేసులలో నోటీసులు వచ్చిన, తమకున్న టాలెంట్ ఉపయోగించి కోర్టులకు వెళ్లి కొంత ఉపశమనం పొందారు ...అయితే రాబోయే రోజుల్లో వీళ్ళందరికీ మరోసారి రెడ్బుక్ వ్యవహారాన్ని పరిచయం చేపించాలని టిడిపి శ్రేణులు ఉవ్విల్లు ఊరుతున్నట్లు తెలుస్తోంది.. . చంద్రబాబుకు మైండ్ పోయిందని ట్రీట్మెంట్ చేయించాలని, వయసును కూడా గౌరవించకుండా ఇష్టరాజ్యంగా మాట్లాడిన మాజీ మంత్రి అప్పలరాజు, ఇప్పుడు రెడ్ బుక్ లోని మరో పేజీలో ఉన్నట్లు చర్చ జరుగుతుంది అంతేకాదు వల్లభనేని వంశీకి ఆత్మీయ మిత్రుడు, టిడిపికి గతంలో కొరకరాని కొయ్యగా మారి ఇప్పుడు చడిచప్పుడు లేకుండా అనారోగ్య సమస్యలతో హైదరాబాదులో మకం వేసి ఉంటున్న కొడాలి నాని కి , రెడ్ బుక్కు లో ప్రముఖ పేజీ ఉన్నట్లుగా చర్చ జరుగుతుంది .... దీంతోపాటు టిడిపిపై తీవ్ర పదజాలంతో వ్యాఖ్యలు తో పాటు ఇటీవల పోలీసులపై కూడా దూకుడు ప్రదర్శించిన, మాజీ మంత్రి అంబటి రాంబాబు, జగన్ పర్యటనలో ఇద్దరు వ్యక్తుల మరణాలకు కారణమైన నాయకులకు త్వరలోనే కేసుల చిట్టా పరిచయం కాబోతుందని ప్రచారం జరుగుతుందిమరి రాబోయే రోజుల్లో కారాగారంలో కాలక్షేపం చేసే నాయకులు వీళ్లేనా? టిడిపి క్యాడర్ చేసుకుంటున్న,చర్చలో నిజం ఎంతో అబద్ధం ఎంతో టిడిపి నేతలకే తెలియాలి ....అయితే టిడిపి కార్యకర్తలు మాత్రం చేసిన తప్పుకే వాళ్ళు శిక్ష అనుభవిస్తున్నారు కానీ, టిడిపి వ్యక్తిగతంగా ఎవరిని టార్గెట్ చేయలేదనేది చెబుతున్న మాట .... సరే ఎవరి మాట ఎలా ఉన్నా జరుగుతున్న పరిణామాలు పరిశీలిస్తే, ఒక పద్ధతి ప్రకారం రెడ్ బుక్ లో పేజీల్లో ఉన్న నాయకులకు ట్రీట్మెంట్ జరుగుతుందనేది వాస్తవం. మరి ఈ తదుపరి పేజీల్లో ఉండే తదుపరి నాయకులు ఎవరో కాలమే నిర్ణయించాలి

# జమిలీ జపంలో వైసీపీ నేతలు

తిరుపతి, జూలై 3,మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి.. ఏపీ రాజకీయాల్లో వైసీపీ అధ్యక్షుడు జగన్ గౌరవం ఇచ్చే ఇచ్చే అతికొద్ది మంది నాయకుల్లో ఒకరు. కొంత కాలంగా పొలిటికల్ స్టేట్మెంట్లకు దూరంగా ఉంటున్నారు పెద్దిరెడ్డి. మాజీ సీఎం జగన్ తరహాలోనే ఆయన జమిలి మంత్రి పఠిస్తున్నారు. 2027 ఫిబ్రవరిలో జమిలి ఎన్నికలు వస్తాయని, వైసీపీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. స్వయంగా కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషే ఆ విషయం చెప్పారని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వ్యాఖ్యానించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

పెద్దిరెడ్డి వ్యాఖ్యలు ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. పైగా కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారంటూ పెద్దిరెడ్డి చెప్పడం హాట్ టాపిక్‌గా మారింది. జగన్ తరహాలో ఆయన కూడా తొలిసారి జమిలిమంత్రం పఠించడటంతో రాజకీయ వర్గాల్లో జమిలిపై చర్చ మొదలైంది. 2024 ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయం పాలైంది. కేవలం 11 సీట్లకు మాత్రమే పరిమితమైంది. అయితే.. సార్వత్రిక ఎన్నికలు పూర్తైన కొన్ని రోజుల తర్వాత నుంచి రాష్ట్రంలో జమిలి ఎన్నికల ప్రచారం జోరందుకుంది. 2027లో జమిలీ ఎన్నికలు రాబోతున్నాయని వైసీపీ నేతలు ఊదరగొడుతున్నారు. పార్టీలో పెద్దాయనగా గుర్తింపు పొందిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కూడాఇప్పుడు అదే చెబుతుండటం హాట్‌టాపిక్‌గా మారింది.అసలు పెద్దిరెడ్డి ఎందుకు ఇలాంటి వ్యాఖ్యలు చేశారన్న చర్చ ఊపందుకుంది. పెద్దిరెడ్డి ఈ సమయంలో జమిలి జపం చేయడానికి ప్రధానంగా రెండు కారణాలు చెబుతున్నారు రాజకీయ విశ్లేషకులు. ఎన్నికల్లో ఘోర పరాజయం చెందడం వైసీపీని సహజంగానే నిరుత్సాహానికి గురిచేసింది. రాష్ట్రంలో కూటమి తిరుగులేని మెజార్టీ ఉండడంతో వలసలు సర్వ సాధారణమయ్యాయి. క్షేత్రస్థాయిలో వాటికి అడ్డుకట్ట వేసేందుకు, క్యాడర్‌లో నైతిక స్థైర్యం నింపేందుకే స్వయంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఇలాంటి కామెంట్లు చేసి ఉండొచ్చన్న మాట విన్పిస్తోంది. రాష్ట్రంలో టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడంలో విఫలమైందని ఆరోపిస్తోంది వైసీపీ. గత వైసీపీ పాలనలో ప్రతి ఒక్కరికీ తాము ఎన్నో సంక్షేమ పథకాలు అందించగా.. ఇప్పుడు వాటిలో కొన్నింటిని కూడా ప్రస్తుత కూటమి ప్రభుత్వం అమలు చేయలేకపోతోందని జగన్ పదేపదే ఆరోపిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వైసీపీ శ్రేణుల్లో ఉత్సాహం నింపడం కోసమే ఈ మైండ్ గేమ్ అడుతున్నారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.పెద్దిరెడ్డి కావచ్చు.. లేదంటే మరో వైసీపీ నేత కావచ్చు.. ఎవరి కామెంట్లనైనా పక్కన పెడితే జమిలీ ఎన్నికలు 2027లో వచ్చే అవకాశాలు ఉన్నాయా అంటే అదంత సులువేం కాదన్న మాట విన్పిస్తోంది. ఇప్పటికే జనగణనకు సంబంధించి కేంద్రం నోటిఫికేషన్ జారీ చేసింది. జనగణనలోనే కులగణన చేపట్టాలని రాష్ట్రాలను ఆదేశించింది.జనగణన, కులగణన పూర్తి చేసి, పార్లమెంటులో వాటిని ఆమోదించే ప్రక్రియ పూర్తయ్యే సరికి చాలా సమయం పడుతుంది. పైగా నియోజకవర్గాల పునర్విభజన అంశం ఎలాగూ ఉంది. ఆ ప్రకారం చూస్తే ఏదైనా అద్భుతం జరిగి చకచకా పరిణామాలు జరిగితే తప్ప 2029 వరకు జమిలీ వచ్చే అవకాశామే లేదన్న వాదన వినిపిస్తోంది. ఏపీ సీఎం చంద్రబాబు కూడా అదే చెబుతున్నారు. ఆ క్రమంలో వైసీపీ కార్యకర్తలు, నేతలను ఇతర పార్టీల వైపు వెళ్లకుండా నిలువరించడం, ప్రత్యర్థి పార్టీలపై మైండ్ గేమ్ ఆడడం లక్ష్యంగా వైసీపీ నేతలు ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారన్న వాదన బలంగా విన్పిస్తోంది.

# 60 దేశాల్లో సిగాచీ పరిశ్రమ

మెదక్ జూలై 3, హైదరాబాద్ శివారులోని పాశమైలారం పారిశ్రామికవాడలోని సిగాచి ఫ్యాక్టరీలో ఏం జరిగింది? ఘటన వెనుక మానవ తప్పిదమే కారణమా? ఆ కంపెనీ ఓనర్ హైదరాబాద్‌లో ఉన్నారా? కేవలం సెబీకి సమాచారం ఇవ్వడం వెనుక అసలు కథేంటి? ఘటన జరిగి మూడు రోజులైనా ఎందుకు స్పందించలేదు? ప్రమాదంలో ఆపరేషన్స్ వ్యవహారాలు చూస్తున్న వ్యక్తి ఉన్నారా? అందుకే మేనేజ్‌మెంట్ సైలెంట్‌గా ఉందా? ఇవే ప్రశ్నలు చాలామందిని వెంటాడుతున్నాయి. హైదరాబాద్‌లోని సిగాచి పరిశ్రమలో మూడు రోజులుగా వార్తల్లో నిలుస్తోంది. ఈ కంపెనీని స్థాపించిన వ్యక్తి నేవీ అధికారి. ఆయన నార్త్ ఇండియాకు చెందినవారు. రిటైర్‌మెంట్ తర్వాత హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ కంపెనీ వ్యవహారాలను ఓ వ్యక్తికి అప్పగించారట. ఘటనకు ముందు అతడు ఫ్యాక్టరీకి వచ్చినట్టు తెలుస్తోంది. ఆఫీసులోకి వెళ్తున్న సమయంలో భారీ ఎత్తున బ్లాస్ట్ సంభవిం చిందని అంటున్నారు. హైదరాబాద్ యూనిట్‌లో ఏం జరిగిందో యాజమాన్యానికి, సంబంధిత డైరెక్టర్లకు తెలీదని అంటున్నారు. ఈ కంపెనీ స్టాక్ మార్కెట్‌లో లిస్టు అయ్యింది. ఘటన తర్వాత సెబీకి సమాచారం ఇచ్చింది. దురదృష్టకరమైన ఘటన జరిగిందని చెప్పుకొచ్చింది. అందుకు సంబంధించిన ఎలాంటి కారణాలు వివరించలేదు. ఎంతమంది చనిపోయారనేది చెప్పలేదు. 90 రోజులపాటు ప్లాంట్ ఉత్పత్తి నిలిచి వేస్తున్నట్లు ప్రస్తావించిందని తెలుస్తోంది. ఫుల్ ఇన్సూరెన్స్ ప్లాంట్ అని చెబుతూనే, పెట్టుబడుదారులను కన్వీన్స్ చేసే ప్రయత్నం చేసింది. గడిచిన రెండురోజుల్లో 11 శాతం ఆ కంపెనీ షేర్లు నష్టపోయాయి. ఘటన తర్వాత ఫీల్డ్‌లో ఎవరూ కనిపించలేదు. ఈ కంపెనీకి రబీంద్ర ప్రసాద్ సిన్హా ఛైర్మన్ కాగా, అమిత్ రాజ్ సిన్హా సీఈవో, డైరెక్టర్లు ఎలాంటి ప్రకటన చేయలేదు. ఫార్మా కంపెనీలో కీలకమైంది మైక్రో క్రిస్టల్ సెల్యూలోస్. చెట్ల నుంచి తీసినవాటితో తెల్లటి పొడి తయారు చేస్తారు. మనం తీసుకునే టాబ్లెట్ చుట్టూ ఉండే తెల్లటి పొడి. ఆ మెటీరియల్ ఆ కంపెనీలో మేకింగ్ జరుగుతోంది. గడిచిన రెండేళ్లుగా ఆ కంపెనీకి దేశ, విదేశాలను భారీగా ఆర్డర్లు వచ్చాయి. ఆ కంపెనీ కార్యలపాలు 62 దేశాలతో కొనసాగుతున్నాయి. ఇక్కడి నుంచే ఎగుమతి చేస్తున్నారు. డ్రైయర్ యూనిట్‌లో పేలుడు సంభవించడంతో దాని ప్రభావం హెయిర్ హ్యాండ్లింగ్ యూనిట్‌పై పడిందని అంచనా వేస్తున్నారు. చివరకు మూడు అంతస్తుల భవనం నేలమట్టం అయ్యింది. హెయిర్ హ్యాండ్లింగ్‌లో యూనిట్‌ను తరచుగా తనిఖీలు చేపట్టాలి. ఆర్డర్లు ఎక్కువగా ఉండడంతో తనిఖీల విషయాన్ని పక్కన పెట్టినట్టు తెలుస్తోంది. తనిఖీ చేయాల్సిన ప్రభుత్వ అధికారులు, ప్రతీ నెల వెళ్లి చేతులు తడుపుకుని రావడం చేస్తున్నారన్న వాదన మరోవైపు బలంగా వినిపిస్తోంది. గుజరాత్‌లో ఆ కంపెనీకి ఉన్న రెండు యూనిట్లను విస్తరించారు. హైదరాబాద్ యూనిట్ విషయానికొస్తే 6400 మెట్రిక్ టన్నులసామర్థ్యం ఉందని అంటున్నారు. అధికంగా ఉత్పత్తికి ప్లాన్ చేసి ఇబ్బందులు తలెత్తినట్టు చెబుతున్నారు. మరోవైపు సిగాచి కంపెనీ రియాక్ట్ అయ్యింది. 40 మంది మృతి చెందినట్టు తెలిపింది. 33 మందికి గాయాలు అయినట్టు వెల్లడించింది. మృతుల కుటుంబాలకు కోటి చొప్పున నష్టపరిహారం ఇవ్వనుంది. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని కంపెనీ సెక్రటరీ వివేక్‌కుమార్ తెలిపారు.

# లోకల్ బాడీ ఎన్నికలకు రెడీ

హైదరాబాద్, జూలై 3, తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో త్వరలోనే ఎన్నికల నగరా మోగనుందని చెప్పారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. కాగా, స్థానిక సంస్థల ఎన్నికలు ఈ ఏడాది సెప్టెంబర్ 30లోపు పూర్తి చేయాలని హైకోర్టు ఇటీవల ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సీఎం ప్రకటన ప్రాధాన్యత సంతరించుకుంది.తెలంగాణలో పల్లెల్లో త్వరలోనే ఎన్నికల జాతర మె?దలు కానుంది. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ వంటి స్థానిక సంస్థల ఎన్నికలపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి తదితరులు సీఎంను కలవగా.. వారితో స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించారు. త్వరలోనే రాష్ట్రంలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. గచ్చిబౌలి, బాగ్ లింగంపల్లిలోని తమ ట్రస్ట్ భవనాలకు పన్ను మినహాయింపు ఇవ్వాలని సీపీఎం నేతలు కోరగా.. ఈ విషయాన్ని పరిశీలిస్తానని సీఎం హామీ ఇచ్చారు. సేవాభావంతో పనిచేస్తున్నందున పన్ను మినహాయింపు ఇవ్వాలని సీపీఎం నేతలు కోరారు.కాగా, తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై హైకోర్టు ఇటీవల కీలక తీర్పు వెలువరించింది. సెప్టెంబర్ 30, 2025లోపు సర్పంచ్ ఎన్నికలు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. తెలంగాణలో పంచాయతీ ఎన్నికలను సకాలంలో నిర్వహించడం లేదంటూ దాఖలైన పలు పిటిషన్లపై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ మేరకు తీర్పును వెలువరించింది. ప్రభుత్వం 30 రోజులు, ఎన్నికల సంఘం 60 రోజులు సమయం కోరినప్పటికీ న్యాయస్థానం 90 రోజుల్లో ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించింది. తెలంగాణలో సర్పంచుల పదవీకాలం 2024 ఫిబ్రవరి 1న ముగియగా, మున్సిపల్ పాలకవర్గాల పదవీకాలం ఈ ఏడాది జనవరి 26న పూర్తయ్యింది.అయితే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వ హామీ, 50 శాతం రిజర్వేషన్లు మించకూడదన్న సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ప్రభుత్వం రిజర్వేషన్లపై తర్జనభర్జన పడుతోంది. చట్టప్రకారం బీసీలకు రిజర్వేషన్ ఖరారు కాకుంటే పార్టీ తరపున అయినా అమలు చేయాలని భావిస్తోంది.

అందుకు కసరత్తు సైతం మె?దలుపెట్టింది. ఇక ఇటీవల హైకోర్టు తీర్పుతో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ వేగవంతం అయింది. తాజాగా సీఎం రేవంత్ రెడ్డి సైతం స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక ప్రకటన చేయటంతో ఎన్నికల్లో పోటీ చేసే ఆశావాహులు సమరానికి సిద్ధమవుతున్నారు.

కాంగ్రెస్ దృష్టి

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఈనెల 4న హైదరాబాద్ కు రానున్నారు. ఎల్బీ స్టేడియంలో జరిగే గ్రామస్థాయి కార్యకర్తల స మావేశంలో ఆయన పాల్గొని దిశా నిర్దేశనం చేయనున్నారు. పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరేయడానికి నాయకులకు కార్యకర్తలకు పలు సూచనలు చేయనున్నారు. స్థానిక సమరానికి అధికార కాంగ్రెస్ పార్టీ సన్నద్ధం అవుతోంది. ఎప్పుడు ఏ ఎన్నికలు జరిగినా సత్తా చాటి మెజారిటీ స్థానాలను కైవసం చేసుకోవాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఆ మేరకు క్షేత్రస్థాయిలో ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని, కార్యక ర్తలను పార్టీ పెద్దలు అప్రమత్తం చేస్తున్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా పార్టీ నా యకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. అన్ని స్థానాల్లో పార్టీ జెండా ఎగురవేయాలని, ఇప్పటి వరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని నిర్ణయించారుఈ మేరకు కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుండి గ్రా మస్థాయి నుంచి కార్యకర్తలను ఖర్గే సభకు తరలించేందుకు నాయకులు ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే పీసీసీ ఇంచార్జి ఉజిల్లాల్లో పర్యటించి ఈనెల 4న జరిగే సభ పై దిశా నిర్దేశం చేశారు. పార్టీని ఉమ్మడి జిల్లా పరిధిలోని కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాలో మరింత బలోపేతం చేయడంతో పాటు నిర్మాణం చేసే దిశగా పిసిసి అడుగులు వేస్తున్న క్రమంలో జిల్లాలో పార్టీ పదవులు ఆశిస్తున్న నేతలు కార్యకర్తలను తరలించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఖర్గే సభకు నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కదిలి వచ్చేందుకు ఏర్పాట్లు చేశారు. ఇటీవల పిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన మన జిల్లాకి చెందిన నేతలు తమకు కేటాయించిన జిల్లాలో పర్యటించడమే కాకుండా తమ ప్రాంత పరిధి నుండి కార్యకర్తలను తరలించే దిశగా ప్రయత్నిస్తున్నారు.

కరీంనగర్ జిల్లాకు సంబంధించి జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో రెండు రోజులుగా పార్టీ సమావేశాలు జరుగుతున్నాయి.సభకు ఇక్కడి నుండి భారీ సంఖ్యలో కార్యకర్తలను తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, మానకొండూరు ఎమ్మెల్యే సత్యనారాయణ ఇక్కడే మకాం వేసి కార్యకర్తలను సభకు సన్నద్ధం చేస్తున్నారు. సుడా చైర్మన్, సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అర్బన్ ప్రాంతం నుండి నాయకులతో సమావేశమయ్యారు.

పార్లమెంట్ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు కూడా పార్లమెంట్ పరిధిలోని నాయకులతో సమావేశమయ్యారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసిన ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ సమావేశంలో పాల్గొని ఖర్గే సభకు కావలసిన ఏర్పాట్లకు హామీ ఇచ్చారు. మొత్తంగా ఖర్గే సభ అనంతరం గ్రామస్థాయిలో కార్యకర్తలు, నాయకులు రెట్టింపు పని చేసేందుకు సిద్ధం చేయాలని పార్టీనిర్ణయించింది.

# జనవరి 28 నుంచి తెలంగాణ కుంభమేళ

వరంగల్, జూలై 3, ములుగు జిల్లాలో కొలువుదీరిన మేడారం సమ్మక్క, సారలమ్మపై భక్తులకు ఎంతో విశ్వాసం. ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర ఇక్కడ జరుగుతుంది. తాడ్వాయి మండల పరిధిలోని మేడారంలో ప్రతి రెండేళ్లకోసారి ఈ మహా జాతర నిర్వహిస్తారు. అయితే వచ్చే ఏడాది(2026)లో నిర్వహించే మహా జాతరకు సంబంధించి పూజారులు కీలక ప్రకటన విడుదల చేశారు. జాతర తేదీలను ప్రకటించారు.

2026 జనవరి 28 బుధవారం సాయంత్రం 6 గంటలకు సారలమ్మ అమ్మవారు గద్దెకు విచ్చేస్తారు. గోవింద రాజు, పగిడిద్ద రాజులు గద్దెలకు చేరుకుంటారు.

2026 జనవరి 29 గురువారం సాయంత్రం 6 గంటలకు సమ్మక్క అమ్మవారు గద్దెకు విచ్చేస్తారు.

2026 జనవరి 30 శుక్రవారం భక్తులు తమ మొక్కుబడులను సమర్పించుకునే ప్రత్యేక దినంగా ఉంటుంది.

2026 జనవరి 31 శనివారం సాయంత్రం 6 గంటలకు అమ్మవార్లు వనప్రవేశం తో జాతర ముగింపు ఘట్టం పూర్తవుతుందని పూజారులు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.ఈ మేడారం జాతరలో ముఖ్యమైన ఘట్టం.. పగిడిద్దరాజును తీసుకురావడం. పగిడిద్దరాజును గిరిజన సంస్కృతి, సంప్రదాయాలతో మేడారానికి తీసుకువస్తారు. జాతరలో పగిడిద్దరాజుది ప్రత్యేక స్థానం. మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలోని పూనుగొండ్లలో జాతరకు ఒకరోజు ముందు పగిడిద్దరాజును పెళ్లికొడుకును చేస్తారు. ఆ తర్వాత మరునాడు ఆలయానికి చేరుకొని, బలి, ప్రత్యేక పూజలు చేస్తారు. కొత్త దుస్తులతో పగిడిద్ద రాజును సిద్ధం చేసి మేడారానికి బయలుదేరుతారు. సాయంత్రానికి మేడారం చేరుకుంటారు.పగిడిద్దరాజును తీసుకొచ్చిన విషయాన్ని.. సమ్మక్క పూజారులకు కబురు పంపిస్తారు.

అప్పటికే జాతర కోసం.. ఉదయం సమ్మక్క ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తారు. కుంద రూపంలో ఉన్న సమ్మక్కను అలంకరిస్తారు. ఆ తర్వాత.. పగిడిద్ద రాజుకు ఆహ్వానం ఇస్తారు. వారిద్దరినీ ఎదురుదెరుగా కూర్చొబెట్టి.. వాయనం ఇచ్చిపుచ్చుకుని.. వివాహం పూర్తి చేస్తారు. పగిడిద్ద రాజును సారలమ్మ గద్దెల వద్దకు తీసుకుని పోతారు.అదే రోజు సారలమ్మకు కన్నేపల్లిలో ఉదయమే రెండు మూడు గంటలపాటు ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం అక్కడ నుంచి మేడారం తీసుకువస్తారు. గద్దెల నుంచి ఈ ప్రాంతం మూడు కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. సారలమ్మ గద్దెకు చేరుకునే రోజే తండ్రి పగిడిద్దరాజు ప్రత్యక్షం అవుతాడు. సారలమ్మ భర్త గోవిందరాజును సైతం.. ఏటూరు నాగారం మండలం కొండాయి గ్రామం నుంచి తీసుకువస్తారు. గ్రామస్తులంతా గోవిందరాజును తీసుకుని ఊరేగింపుగా మేడారానికి వస్తారు. ఒకే రోజు సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులస్వామి గద్దెలపైకి చేరుకుంటారు.ఆ తర్వాత చిలుకలగుట్ట నుంచి సమ్మక్కను తీసుకుని వస్తారు. అధికార లాంఛనాలతో పోలీసుల తుపాకీ కాల్పుల గౌరవ వందనం, ఎదురుకోళ్ల ఘట్టంతో సమ్మక్కను ఆహ్వానిస్తారు. అయితే మేడారానికి ఈశాన్యంలో ఉన్న చిలకలగుట్టపై నారచెట్టుకింద ఉన్న కుంకుమ భరిణె రూపంలోని సమ్మక్క ఉంటుంది. ఆమెను కుంకుమ భరిణే రూపంలో పూజారులు తీసుకొస్తారు. అనంతరం గద్దెపై ప్రతిష్టిస్తారు. మేడారం జాతర మె?త్తానికి ఇదే కీలక ఘట్టం.ఈ తంతు తర్వాత ఉత్సవ మూర్తులంతా గద్దెలపై కొలువై మూడో రోజు భక్తులకు దర్శనం ఇస్తారు. అమ్మవార్లకు భక్తులు మొక్కులు సమర్పించుకుంటారు. జాతరలో చివరి రోజున దేవతలను మళ్లీ వనంలోకి పంపిస్తారు. దేవతలు.. వనప్రవేశం చేయడంతో.. మేడారం మహాజాతర పరిపూర్ణం అవుతుంది.ఈ మేడారం జాతరకు ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తుంది. జాతర తేదీలు ఖరారైన తర్వాత? ప్రభుత్వాధికారులు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి నిర్వహణ కార్యక్రమాలపై మాస్టర్ ప్లాన్ రూపొందిస్తారు. కోట్లాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి? పకడ్బందీ ఏర్పాట్లు చేస్తారు. జంపన్న వాగుతో పాటు పరిసర ప్రాంతాల్లో భక్తుల కోసం మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తారు. ముఖ్యంగా శానిటేషన్ కోసం భారీగా సిబ్బందిని రంగంలోకి దించుతారు.భక్తుల రాకపోకల కోసం కూడా భారీగా ఆర్టీసీ బస్సులను అందుబాటులో ఉంచుతారు.

హైదరాబాద్, వరంగల్ తో పాటు రాష్ట్రవ్యాప్తంగా పలు బస్ స్టేషన్ల నుంచి ఈ జాతరకు వెళ్లేందుకు బస్సులను ఏర్పాటు చేస్తారు.

# క్రూయిజ్ షిప్పులు ప్రారంభం

విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగంలో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. సుందర సాగర నగరం విశాఖపట్నం నుంచి ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సముద్ర విహార నౌక క్రూయిజ్ షిప్ సేవలు లాంఛ నంగా ప్రారంభమయ్యాయి. కేంద్ర నౌకాయాన శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ ఈ కార్యక్ర మాన్ని ప్రారంభించారు.కేంద్ర మంత్రి సోనోవాల్ ఢిల్లీ నుంచి వర్చువల్ విధానంలో పాల్గొనగా,మంత్రి దుర్గేశ్ విశాఖలో ప్రత్యక్షంగా హాజరై జెండా ఊపారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేశ్ మాట్లాడు తూ... విశాఖపట్నం చరిత్రలో అంతర్జాతీయ క్రూయిజ్ టెర్మినల్ ఏర్పాటు ఒక మైలురాయిగా నిలిచిపోతుందని అభిప్రాయప డ్డారు. రాష్ట్రంలో పర్యాటక రంగా నికి పూర్వ వైభవం తీసుకువచ్చేం దుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. క్రూయిజ్ టూరిజం ద్వారా విశాఖ ఖ్యాతి మరింత పెరుగుతుందని, పర్యాటకుల రాకతో స్థానికంగా ఆర్థిక కార్యకలాపాలు కూడా పుం జుకుంటాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో క్రూయిజ్ పర్యాటకాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళికలతో ముందుకెళ్తామని మంత్రి దుర్గేశ్ హామీ ఇచ్చారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును సాకారం చేసిన విశాఖ పోర్టు అథారిటీ అధికారులను, సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ నూతన సేవలతో విశాఖ పర్యాటక చిత్ర పటంలో కీలక స్థానం సంపాదించు కుంటుందని మంత్రి పేర్కొన్నారు.

# నక్సల్స్ రహిత భారతం సాధ్యమేనా

రానున్న 2026 మార్చి ఆఖరినాటికి దేశంలో మావోయిస్టుల ఉనికి అనేది లేకుండా చేయటమే కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించినట్లు కేంద్ర హోం శాఖా మంత్రి అమిత్ షా తెగేసి మరీ చెప్పటం పరిశీలిస్తే ఆ నిర్ణయం తిరుగులేనట్లు తేలిపోయిందని చెప్పక తప్పదు. ఈ మేరకు వర్షాకాలంలోనూ నక్సల్ అణచివేత కూంబింగ్ చర్యలు కొనసాగుతాయ ని ఇటీవల ఛత్తీస్‌గడ్‌లో పర్యటించిన మంత్రి అమిత్ షా పేర్కొన్నారు కూడా.కేంద్ర ప్రభుత్వం నక్సల్స్ ఉనికిని పూర్తి గా నిర్మూలించి వచ్చే 2026 మార్చి నాటి కి భారత్‌దేశాన్ని నక్సల్ రహిత భారత్‌గా తీర్చిదిద్దేందుకు ఆపరేషన్ కగార్‌ని ఆఖరి పోరాటంగా రంగంలోకి దించింది. అన్ని విధాల ఆయుధాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, డ్రోన్లు, హెలికాప్టర్లు భారీగా సరఫరా చేసి భారీ సంఖ్యలో వివిధ రక్షణ బలగాలకు చెందిన ఆరితేరిన బృందాలను కేటాయించారు.మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాలైన తెలంగాణ, ఛత్తీస్‌గడ్, జార్ఖండ్, మహారాష్ట్ర రాష్ట్రాల్లోని అరణ్యప్రాంతాల్లోని గుట్టలపైన దాడులు, సర్చ్ ఆపరేషన్‌లు ముమ్మరం చేయటంతో మావోయిస్టులు గుక్క తిప్పుకోలేక పోతున్నట్లు సమాచారం. ఇప్పటికే కొందరు లొంగి పోతామని వస్తున్న వార్తలు కూడా విదితమే.ఈ ఏరివేతలో భాగంగా ఈనెల 26న ఉదయం ఛత్తీస్‌గఢ్‌లో నారాయణ్‌పూర్ జిల్లాలో భ ద్రతా సిబ్బందితో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మహిళా నక్సలైట్లు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మావోయిస్టు ల మాడ్ డివిజన్‌కు చెందిన పెద్ద క్యాడర్ ఉనికి గురించి పోలీసులకు సమాచారం అందడంతో అభుజ్మాద్ ప్రాంతంలో ఈ ఆపరేషన్ నిర్వహించినట్లు బస్తర్ రేంజి ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ పి.సుందర్‌రాజ్ వెల్లడించటం పరిశీలిస్తే నక్సల్ అణచివేతపై కేంద్ర ప్రభుత్వ కఠిన వైఖరి అర్థమవుతున్నది.మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లో వారిని ఏరి వేసేందుకు జనవరి 2024 నుంచి కేంద్ర హోం మంత్రిత్వశాఖ ప్రారంభించిన ఆపరేషన్ కగార్ (ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్)తో ఛత్తీస్‌గడ్ రాష్ట్రంలోను, ఏఓబీలతోపాటు ఇతర ప్రాంతాల్లో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో భద్రతా దళాలు 400 మందికి పైగా మావోయిస్టులను కాల్చి చంపాయి. ఈ ఆపరేషన్‌లో కేంద్ర సీఆర్‌పీఎఫ్, సైన్యం, కోబ్రా బెటాలియన్‌తోసహా పలు భద్రతా దళాలు పాల్గొన్నారు. ఇందులో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి వారి రహస్య ప్రదేశాలు, ఆయుధాలు, ఇతర ఆయుధాల సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. గత మే 21న జరిగిన ఎన్‌కౌంటర్‌లో నారాయణపూర్ జిల్లాలో సీపీఐ(మావోయిస్ట్) ప్రధాన కార్యదర్శి నంబాల కేశవ్ రావు అలియాస్ బసవరాజు మరణించిన వారిలో వున్నారు. నక్సలైట్ అనే పదం పశ్చిమ బెంగాల్‌లోని నక్సల్బరి గ్రామం పే రు నుంచి ఉద్భవించింది. 1967లో ఆ గ్రామంలో రైతుల తిరుగుబాటు జరిగిం ది. ఈ ఉద్యమాన్నే 'నక్సలిజం' అన్నారు.అదే సంవత్సరం 1967లో, చారుమజుందార్, కానుసన్యాల్, జంగల్ సంతల్ నేతృ త్వంలోని కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) వర్గం సిలిగురి గ్రూప్ అనే పేరుతో, చైనా కమ్యూనిస్ట్ విప్లవం మాదిరిగానే భారతదేశంలోనూ దీర్ఘకాలిక ప్ర జాయుద్ధాన్ని కొనసాగించాలని ఆ మేరకు మజుందార్ చారిత్రక 8 పత్రాలను రాసుకున్నారు. ఇదే నక్సలైట్ ఉద్యమానికి పునా దిగా మారింది.నవంబర్ 1967లో, సుశితల్ రే చౌదరి నేతృత్వంలోని ఒక బృం దం ఆల్ ఇండియా కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ కమ్యూనిస్ట్ రివల్యూషనరీస్‌ను నిర్వహించింది. మావో జెడాంగ్ ఈ ఉద్యమా నికి సైద్ధాంతిక ప్రేరణను అందించాడు. భారతీయ రైతులు, దిగువ తరగతి గిరిజనులతో కలిసి బలవంతంగా ఉన్నత వర్గా ల ప్రభుత్వాన్ని పడగొట్టాలని ఆయన వా దించారు. మజుందార్ రచనలద్వారా వ్యా పించిన ఈ భావజాలం పట్ల చాలామంది పట్టణ ప్రముఖులూ ఆకర్షితులయ్యారు. ఈ రచనలు మావో, కార్ల్ మార్క్స్, వ్లాదిమిర్ లెనిన్ వంటి కమ్యూనిస్ట్ నాయకులు, సిద్ధాంతకర్తల అభిప్రాయాల నుంచి రాయబడ్డాయి. ఉద్యమం ప్రారంభ సంవత్సరాల్లో, ఒక ఉద్యమకారుడి నియామకం ముఖ్య లక్షణాలు నిస్వార్థత, స్వీయ త్యాగం చేసే సామర్థ్యం అని చారు మజుందార్ నమ్మాడు. అటువంటి నిర్దిష్ట వ్యక్తిత్వాన్ని ఉత్పత్తి చేయడానికి, సంస్థ విద్యార్థులు, యువతను అధికంగా నియమించుకుంది.ఈ కొత్త తిరుగుబాటుదారులలో విధేయ త, విప్లవాత్మక వ్యక్తిత్వాన్ని పెంపొందించడంతోపాటు నక్సలైట్లు ఇతర కారణాల వల్ల కూడా యువతను ఎంచుకున్నారు. వీ రు ఎక్కువగా విద్యార్థులు, విద్యావంతులైన యువతను చేర్చడం అవసరం. ఎం దుకంటే వారు మావో జెడాంగ్ కమ్యూనిస్ట్ బోధనలను వ్యాప్తి చేయడంలో పా ల్గొంటారు. వారి స్థావరాన్ని విస్తరించడానికి, ఉద్యమం ఈ విద్యార్థులపై ఆధా రప డింది.కమ్యూనిస్ట్ తత్వాన్ని చదువురాని గ్రామీణ, శ్రామిక-వర్గాలకు కూడా వ్యాప్తి చేయడానికి దీనిని ఉద్దేశించారు. రైతులు, శ్రామిక వర్గాలతో తమను తాము ఏకీకృతం చేసుకోగల యువతను నియమిం చుకోవడం అవసరమని, ఈ దిగువ తరగతి వర్గాల మాదిరిగానే జీవించడం, పనిచేయడం ద్వారా ఈ నియామకాలు గ్రామాలకు, పట్టణ కేంద్రాలకు కమ్యూనిస్ట్ బోధనలను తీసుకెళ్లగలవని మజుందార్ విశ్వసించాడు. క్రాంతికారి ఆదివాసీ మహిళా సంఘటన్ అనేది 1986లో పార్టీ లోపల, పార్టీ రక్షించడానికి లక్ష్యంగా పెట్టుకున్న గిరిజన గ్రామాలలో మహిళలపై తీవ్ర అసమానతను అంగీకరించిన ఫలితంగా ఏర్పడిన అనుబంధ స్త్రీవాద సంస్థ. వారు రైతుల హక్కులతోపాటు బలవంతపు వివాహం, ద్విభార్యత్వం, హింస అనే గిరిజన సంప్రదాయానికి వ్యతిరేకంగా ప్రచారం చేశారు.అయితే, 2004లో అధికారంలోకి వచ్చిన వైఎస్ రాజశేఖరరెడ్డి, అప్పటి హోం మం త్రి జానారెడ్డి ద్వారా మావోయిస్టులను శాంతిచర్చలకు ఆహ్వానించగా, అంగీకరించిన కొన్ని గ్రూపులు హైదరాబాద్‌లోనే మంజీరా అతిథి గృహంలో బసచేసి ప్రభుత్వంతో సుమారు మూడుఊ నాలుగు రో జులు చర్చలు జరిపారు. అదే మావోయిస్టులు చేసిన చారిత్రిక తప్పిదమని అంటా రు కొందరు పరిశీలకులు. ఆ సమయం లో వారిని కలిసేందుకు వచ్చిన బంధువు లు, సానుభూతిపరుల వివరాలను ప్రభు త్వం సేకరించి అణచి వేసిందని అంటారు. 2011లో చైనా ప్రభుత్వం ఉద్యమ నాయకులకు ఆశ్రయం కల్పిస్తోందని ఆరోపణలు ఉన్నాయి. పాకిస్థాన్ ఐఎస్ఐ కూ డా ఆర్థిక సహాయం అందిస్తోందని భార త పోలీసులు ప్రకటించారు. సింగపూర్‌లోని నేషనల్ యూనివర్సిటీలో పీహెచ్‌డీ చేసిన నిపుణి గుప్త తన పరిశోధన ప్రకారం మావోయిస్టులు తమ ఆయుధాలను వివిధ మార్గాల ద్వారా పొందుతారని, వారు విముక్తి పొందిన మండలాలు, ఛత్తీస్‌గఢ్, ఒరిస్సా వంటి అడవుల ప్రాంతాల నుంచి పన్ను వసూలు ద్వారా తమ నిధులను పొందుతారని తెలుస్తుంది.స్థానిక రాజకీయ నాయకులు కూడా నక్సల్స్‌కు లెవీలు చెల్లిస్తారని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నారు. కొండ ప్రాంతాల కారణంగా, సరిహద్దులు తక్కువగా ఉండటం వల్ల భారతదేశానికి నేపాల్ (బహుశా అక్కడి ఎంసీసీ ప్రభుత్వం కారణంగా), బంగ్లాదేశ్, మయన్మార్ నుంచి తెచ్చిన ఆయుధాలతోపాటు నక్సల్స్ వద్ద ఉన్న ఆయుధాలలో ఎక్కువ భాగం ప్రభుత్వ ఆయుధ శాలల నుంచి, భద్రతా దళాల నుండి దోచుకోబడుతున్నవే అని పరిశీలకుల అంచనా.కొం తకాలంగా, నక్సల్స్ సాంకేతిక పరిజ్ఞానం పెంచుకుని తమ సొంత ఆయుధ తయారీ కర్మాగారాలను నెలకొల్పి ఆయుధాలు తయారు చేయడం ప్రారంభించారన్న సమాచారమూ ప్రభుత్వం వద్ద వుంది. ఏది ఏమైనా 2026 మార్చి ఆఖరినాటికి దేశంలో మావోయిస్ట్ ఉనికే ఉండకుండా చేసి, నక్సల్ రహిత భారత్‌గా మార్పు చేసేందుకు తమ సంపూర్ణ సామర్థ్యం కలిగిన భద్రతాదళాలు ఆఖరికి వర్షాకాలంలోకూడా సెర్చ్ ఆపరేషన్ నిలపకుండా తుడిచి పెట్టేస్తాయని కేంద్ర హోం శాఖామంత్రి అమిత్ షా పదేపదే ప్రకటించటం గమనార్హం. కేంద్ర ఉక్కు పాదం నుంచి ఇక, వారు తప్పించు కోలేరన్నది తేటతెల్లమవుతోంది.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు షాక్
## మంజూరు చేసిన ఇళ్లు క్యాన్సిల్

కరీంనగర్, జూలై 3, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో లబ్ధిదారులకు ఊహించని షాక్ తగిలింది. మొదటి దశలో ఇళ్లు మంజూరు చేసి, ప్రొసీడింగ్ కాపీలు అందించిన తర్వాత, కొందరు లబ్ధిదారులు గతంలో లబ్ధి పొందారని గుర్తించి అధికారులు ఇళ్లను రద్దు చేశారు. దీంతో ఇళ్లు కూల్చుకున్న లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. గతంలో లబ్ధి పొందిన వారికి మళ్లీ ఇళ్లు ఇవ్వడం లేదని అధికారులు స్పష్టం చేస్తున్నారు.తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. ఇందిరమ్మ ఇళ్ల పంపిణీని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఎన్నికల వేళ హామీ ఇచ్చినట్లుగానే.. రాష్ట్రంలోని అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ప్రకటించింది. హామీ ఇచ్చినట్లుగానే తాజాగా రేవంత్ సర్కార్.. ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ ప్రారంభించింది. మొదటి దశలో భాగంగా ముందుగా సొంత స్థలాలు ఉన్న వారిని గుర్తించి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసింది. ఆ తర్వాతే ప్రొసీడింగ్ కాపీలను లబ్ధిదారులకు అందించింది. వారంతా ఎంతో సంతోషంగా ఇంటి నిర్మాణం ప్రారంభించి.. ఆ పనుల్లో బిజీగా ఉండగా.. అధికారులు వారికి కోలుకోలేని షాక్ ఇచ్చారు. మీరు అర్హులు కాదంటూ ఇళ్లు రద్దు చేశారు. అధికారులు నిర్ణయం పట్ల లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆ వివరాలు..ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లే చేసి.. తిరిగి లాక్కుంటున్నారు అధికారు. ఎందుకంటే.. సదరు లబ్ధిదారులు గతంలో లబ్ధి పొందారని.. అలాంటి వారు ఇందిరమ్మ ఇళ్లకు అర్హులు కాదని తేల్చిచెబుతున్నారు. తాజాగా కరీంనగర్ జిల్లాలో సుమారు 11 మందికి ఇలానే బిల్లులు రావని చెప్పడంతో బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్లు వచ్చిందని చెప్పి.. ఉన్న గూడును కూల్చేసుకున్నాము.. ఇప్పుడు ఇలా క్యాన్సిల్ చేయడం ఏంటి.. ఇప్పుడు మేం ఎక్కడికి వెళ్లాలని వారు ప్రశ్నిస్తున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో భాగంగా.. హైదరాబాద్‌లో తప్ప.. మిగతా 32 జిల్లాల్లో సుమారు 3.71లక్షల ఇళ్లను మంజూరు చేసింది. ఇప్పటికే 2.40లక్షల మందికి ప్రొసీడింగ్ కాపీలను కూడా అందిజేశారు. వీటిల్లో 1.10లక్షల ఇళ్లను గ్రౌండింగ్ కూడా చేశారు. తీరా ఇప్పుడు చూస్తే.. ప్రొసీడింగ్ కాపీలు అందుకున్న లబ్ధిదారుల్లో దాదాపు 10 శాతం గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇళ్లు పొందరాని అధికారులు గుర్తించారు. మరికొందరు తక్కువ ధరకే వస్తున్న సిమెంట్, ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం అందించిన నగదు తీసుకున్నట్లుగా అధికారులు తాజాగా గుర్తించారు.అలానే కొందరు ప్రభుత్వం తక్కువ ధరకే అందిస్తున్న సిమెంట్ తీసుకుని ఇళ్లను నిర్మించుకోలేదని.. ఇంకొందరు సగంలోనే ఇంటి నిర్మాణం వదిలేసినట్లుగా గుర్తించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇలా ఇళ్లు పొందిన వారిలో కొందరికి తాజాగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశారు. అయితే వారు గతంలో ఇళ్లు పొందరాని తెలియడంతో.. వారికి తాజాగా కేటాయించిన ఇందిరమ్మ ఇళ్లను రద్దు చేస్తున్నారు.ఇచ్చినట్లే ఇచ్చి.. ఇళ్లను లాక్కోవడంతో లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాము అన్ని విధాల ఇందిరమ్మ ఇళ్లు పొందడానికి అర్హులమని పరిశీలించిన తర్వాతే కదా ఇళ్లను మంజూరు చేశారు. తీరా ఉన్న ఇంటిని కూలగొట్టి.. కొత్తింటి నిర్మాణం చేపట్టాక మీరు అర్హులుక కాదని చెప్పడం ఏంటంటూ లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పుడు తమ పరిస్థితి ఏంటని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దీనిపై హౌసింగ్ కార్పొరేషన్ సీఈని సంప్రదించగా.. గతంలో లబ్ధి పొందిన వారికి ఇప్పుడు ఇళ్లు ఇవ్వడం లేదు. అయితే కొన్నిచోట్ల అధికారుల లాగిన్‌తో ప్రొసిడింగ్స్ వస్తున్నాయిన.. తర్వాత క్షేత్ర స్థాయి పరిశీలనలో వారు అనర్హులని తేలుతుందని అంటున్నారు. గతంలో పునాది వరకు నిర్మించుకుని వదిలేసిన వారికి మాత్రమే ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పారు.

# అసంపూర్ణంగానే సింగరేణి క్వార్టర్ల పట్టాలు

అదిలాబాద్, జూలై 3, బెల్లంపల్లిలో పురాతన సింగరేణి క్వార్టర్ల పట్టాల ప్రక్రియ అసంపూర్ణంగానే మిగిలిపోయింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో బెల్లంపల్లిలోని బొగ్గు గనులతో వెలసిన తొలితరం సింగరేణి క్వార్టర్లకు పట్టాలిచ్చా రు. 4500 క్వార్టర్లను ప్రభుత్వానికి సరెండర్ చేశారు. దీంతో ఈ క్వార్టర్లు రెవెన్యూ ఆధీనంలోకి మారిపోయా యి. పట్టాల అందజేత గత ఎన్నికల ముం దు మొదలైంది. దీంతో అసంపూర్ణంగానే ఈ ప్రక్రియ ఆగిపోయింది.కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుతీరాక బెల్లంపల్లి ఎమ్మెల్యేగా ఎన్నికైన గడ్డం వినోద్ పట్టాల ప్రక్రియను పూర్తి చేస్తానని చెప్పారు. అయితే ఆయన హాయం లో కూడా పట్టాల నమోదు కొంతమేరకు చేపట్టి పూర్తి చేయలేకపోయారు. దీంతో పట్టాల వ్యవహారం ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే చందంగా ఉండిపోయింది. పట్టాల ప్రక్రియ పరిపూర్తి కాకపోవడంతో లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోసారి పట్టాల ప్రక్రియను చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. సింగరేణి యజమాన్యం సరెండర్ చేసిన సింగరేణి క్వార్టర్లకు పట్టాలు పూర్తిస్థాయిలో ఇవ్వాలి. కానీ మధ్యలోనే వాటికి ఎగనామం పెట్టడంతో ఇళ్ల పట్టాల సమస్య అపరిష్కృతంగా మిగిలిపోయింది.సింగరేణి క్వార్టర్లు సొంతం కావడంతో కార్మికుల్లో ఎనలేని ఆనందం వ్యక్తం అవుతున్నది. ఇదే తరుణంలో అసంపూర్ణంగా మిగి లిపోవడంతో పట్టాలు చేతికందక మిగితా కార్మికులు బాధను కూడా వ్యక్తం చేస్తున్నా రు. ప్రకటించిన నివాస పట్టాలు యావత్ లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో అందకుండా నే ముగించారు. మరో దఫా పట్టాల నిర్వహణను చేపడతారని ఎదురుచూస్తున్నారు. పూర్తిస్థాయిలో పట్టాలను చేపట్టకుండా మ ధ్యంతరంగా ముగించడం పట్ల లబ్ధిదారులు తెగ బాధపడి పోతున్నారు.ఇప్పటికైనా అధికారులు పెండింగ్‌లో ఉన్న పట్టాల వైపు దృ ష్టి పెట్టాలని కోరుతున్నారు. పట్టాలు పొం దని కార్మికులు విద్యుత్ కనెక్షన్ తీసుకునే సౌకర్యాన్ని కోల్పోతున్నారు. ఇప్పటివరకూ సింగరేణి సంస్థ నుంచి పొందుతున్న విద్యు త్ సదుపాయం ఎంతకాలం ఉంటుందో తెలియదు. ఎంతకాలం సింగరేణి విద్యుత్తు ఉంటుందో? ఎప్పుడు తొలగిస్తారో ఆందోళనలో కార్మికులు కాలం వెళ్లదీస్తున్నారు.ఇళ్ల పట్టాలకు నోచుకోని సింగరేణి కార్మికులకు ప్రత్యామ్నాయ విద్యుత్ సదుపాయం అందని ద్రాక్షగా మారింది. సింగరేణి నుంచి అప్పగించిన క్వార్టర్లకు పట్టాల ఘట్టం పరిపూర్తి కాలేదు.

సింగరేణి కాలనీలో ప్రభుత్వ విద్యుత్తు సదుపాయం కల్పన కూడా ఇంకా పూర్తి కాలేదు. కొన్ని కాలనీలో విద్యుత్ స్తం భాలు వేసి వైరింగ్ చేశారు. మరి కొన్ని బస్తీ ల్లో విద్యుత్ స్తంభాల ఏర్పాట్ల పనులే సాగుతున్నాయి. విద్యుత్ పనులు పాక్షికంగా జరి గాయి. పట్టాలు పొందని ఎంతోమంది లబ్ధిదారులు విద్యుత్తు సదుపాయాన్ని పొందలే కపోతారు. ఈ విషయాన్ని అధికారులు, ఎమ్మెల్యే తక్షణమే పరిగణలోకి తీసుకోవాలని కోరుతున్నారు. సగానికి పైగానే సింగరే ణి క్వార్టర్లకు పట్టాలు పూర్తికాలేదు.పెండింగ్‌లో ఉన్న పట్టాల సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. పట్టా లు కోసం మరోసారి అవకాశం ఇవ్వాలన్న ప్రజల విన్నపాలను లెక్కలోకి తీసుకోవాలి. ఇంతకు పూర్వం లబ్ధిదారుల్లో పట్టాల కోసం చేసుకున్న అప్లికేషన్లో చాలా వరకు సాంకేతిక కారణాల వల్ల రిజెక్ట్ అయ్యాయనీ వాపోతున్నారు. దీంతో ఇచ్చిన గడువులో నిర్ణీత కాలంలో పట్టాలు చేతికి రాకుండా పోయా యి. మెజార్టీగా తగినంత సమయం వెచ్చించకపోవడం వల్లనే లబ్ధిదారుడి చేతికి పట్టా అందలేకుండాపోయిందన్న వాదనలు ఉన్నాయి.ఈ రకంగా పట్టాల సమస్య బెల్లంపల్లిలో అసంపూర్ణంగా మిగిలిపోయింది. లబ్ధిదారులకు న్యాయం జరగాలంటే మరోసారి పట్టాల ప్రక్రియను చేపట్టాల్సిన అవ స రం ఎంతైనా ఉన్నది. ప్రజల కోసం, ప్రకటించిన ఇళ్ల పట్టాల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు పట్టాలకు అవకాశం ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులపైనే ఉంది. ఇలా జరగ ని పక్షంలో వందలాది మంది ఇళ్లపట్టాలను కోల్పోవల్సివస్తుందనీ వాపోతున్నారు.

మొక్కుబడిగా గత ప్రభుత్వం, ప్రస్తుత ఎమ్మె ల్యే పట్టాల అందజేతను హడావిడిగా కొనసాగించారన్న విమర్శలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. దాని ఫలితంగానే పెండిం గ్లో పెద్ద ఎత్తున పట్టాలు మిగిలిపోయాయ న్న ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ప్రతి ఒక్కరికీ పట్టాలు చేతికి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యేపై ఎంతైనా ఉందన్న విషయాన్ని గుర్తించాలని కోరుతున్నారు.

# సౌకర్యాలు లేని కేజీవీబీలు...

నిజామాబాద్, జూలై 3, నిర్మల్ జిల్లాలో పేదరికంలో ఉన్న పిల్లల కోసం సర్వ శిక్ష అభియాన్ కింద ఏర్పాటు చేసిన కేజీబీవీ విద్యాసంస్థల్లో అడ్మిషన్లు వరదల్లో వచ్చి పడుతున్నాయి. నిర్మల్ జిల్లాలో మొ త్తం 19 కేజీబీవీ ఉన్నాయి. ఈ పాఠశాలలో ఆరో తరగతి నుంచి ఇంటర్ వరకు ప్రవేశా లు కల్పిస్తున్నారు. 6 నుంచి 10 తరగతి వర కు ఉన్న పాఠశాలలో 240 మంది ఇంటర్ వరకు ఉన్న కేజీబీవీలో 340 మంది విద్యార్థులను చేర్చుకోవాల్సిన నిబంధన ఉన్న జిల్లా వ్యాప్తంగా ఈ విద్యాసంస్థల్లో ఆడపిల్లలను చదివించేందుకు తల్లిదండ్రులు పోటీ పడుతున్నారు.ప్రతి తరగతిలో 40 మంది విద్యార్థులు మాత్రమే చేసుకోవలసి ఉండగా స్థానికంగా ఉన్న పోటీ నేపథ్యంలో ఒక్కొక్క క్లాసులో 50 నుంచి 70 మంది వరకు విద్యార్థులు చదువుతున్నట్టు కేజీబీవీఎస్ఓ లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న కేజీబీవీలకు ప్రభుత్వ భవనాలు ఉన్నప్పటికీ అం దులో 240 మంది పాఠశాల స్థాయిలో 3 60 మంది కళాశాల స్థాయిలో వసతులు కల్పించవలసి ఉన్న పరిమితికి మించి విద్యార్థులు అడ్మిషన్లు తీసుకోవడంతో కేజీబీవీలు విద్యార్థులతో కటకటలాడుతున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఐదవ తరగతి పాసైన బాలికలందరినీ గురుకులాల్లో రీయంట్రీ పరీక్ష రాయించిన అక్కడ సీట్లు తక్కువగా ఉండటంతో తిరిగి కేజీబీవీ వైపు మొగ్గు చూపుతున్నట్టు కేజీబీవీ ఉపాధ్యాయులు తెలిపారు.

జిల్లాలోని కేజీబీవీ పాఠశాలలో గత రెం డేళ్లుగా విద్యార్థుల అడ్మిషన్ల జోరుగా సాగుతున్నాయి. కేజీబీవీ పాఠశాలలో ఆడపిల్లల కు రక్షణగా ఉండడం, మంచి చదువు అం దించడం పోషక విలువలు ఆహారం ప్రతిరోజు వ్యాయామం ఆటలు ఇతర సామాజిక అంశాలపై ఆడపిల్లలకు విద్య అందించడం తో సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు కేజీబీల వైపు మొగ్గు చూపేలా ప్రోత్స హిస్తున్నారు. ఈ పాఠశాలలో చేర్చే పిల్లల్లో తల్లిదండ్రులు లేని వారు ఆర్థికంగా పేదరికం లో ఉన్నవారు కార్మికుల పిల్లలు వ్యవసాయ కూలీల పిల్లలు ప్రాధాన్యత క్రమంలో చేర్పిం చు కోవలసి ఉన్న స్థానిక నేతల ఒత్తిళ్లు రాజకీయ పైరవీలు అధికారుల సూచనలు కారణంగా వేరే పిల్లలు కూడా చేర్చుకోవాల్సి వస్తుందని ఎస్వోలు వాపోతున్నారుఈ సం వత్సరం ఆరవ తరగతిలో ప్రవేశాల కోసం ప్రతి క్లాసులో 40 మంది విద్యార్థులను మాత్రమే తీసుకోవాల్సి ఉన్న మెజార్టీ కేజీబీవీలో 60 నుంచి 70 వరకు అడ్మిషన్లు నిర్వ హించగా మరో 20 మంది వెయిటింగ్‌లో ఉన్నట్లు కేజీబీవీ పాఠశాలల నిర్వహకులు తెలిపారు. కేజీబీవీలో విద్యాబోధన అవసరమయ్యే తరగతి గదులు బెంచీలు మరుగు దొడ్లు స్నానపు గదుల కొడతా డైనింగ్ హాల్ కొత్త కారణంగా విద్యార్థులు దశలవారీగా భోజనం చేస్తున్నారు. పాఠశాల భవనాలు కొన్ని కొత్తవి కాగా పాత భవనాలు నిర్వహిస్తున్నావుగా అవి వర్షాలకు కురుస్తూ విద్యా ర్థులు చదువుకో ఆటంకం కలిగిస్తున్నాయి. ఇప్పటికే అన్ని కేజీబీవీ పాఠశాలలో అడ్మిషన్లు క్లోజ్ అని నోటీసు బోర్డులు అందించా రు అయినా తమ పిల్లలను చేర్చుకోవాలని తల్లిదండ్రులు ఇంకా పాఠశాల చుట్టూ తిరుగుతున్నారు. కేజీబీవీ పాఠశాలలో ఒకవైపు విద్యార్థుల అడ్మిషన్ల మరోవైపు రాజకీయ ఒత్తిళ్లు మౌలి క సదుపాయాల కొడత విధులు నిర్వహిస్తున్న ఎస్వోలు ఇతర సిబ్బందిపై తీవ్ర ఒత్తి డిని ఎదుర్కొంటున్నట్టు ప్రచారం జరుగుతుంది. నిర్మల్ జిల్లాలోని అన్ని కేజీబీవీలో ఒక్కొక్క తరగతిలో 40 మంది అడ్మిషన్లను మాత్రమే తీసుకోవాల్సి ఉండగా నర్సాపూర్ దిల్వార్పూర్ నిర్మల అర్బన్ లక్ష్మణ్ చందా మామడ సారంగాపూర్ తదితర ప్రాంతాల్లో రెట్టింపు అడ్మిషన్లు నమోదు చేసుకోవడంతో తమ పిల్లలను కచ్చితంగా కేజీబీవీలో చేర్పించుకోవాలని తల్లిదండ్రులు ఎమ్మెల్యేలు మంత్రుల సిఫార్సులను కళాశాలపై రుద్దడంతో వారు మనోవేదనకు గురవుతున్నారు.సౌకర్యాల విషయంలో స్పందించని ప్రజాప్రతినిధులు తమ అనుచరుల పిల్లలు మాత్రం కేజీబీవీ లో చేర్చుకోవాలని ఒత్తిడి తేవడంపై ఎస్వోలు మానసిక ఆవేదనకు గురవుతున్నారు. పిల్లలను ఎక్కువగా చేర్చుకుంటే మెనూ మారుతుందని ఇతర సదుపాల కల్పనలో నిర్లక్ష్యం పేరుతో ఉన్నతాధికారులు తనిఖీ నిర్వహించి విధుల్లో ఉన్న ఎస్వోలు వారి సిబ్బందిపై చర్యలు తీసుకోవడం కాకుండా సర్వీస్ నుంచి తొలగించడంపై చర్చ జరుగుతుంది.వసతుల కల్పనకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోగా ఉన్న నిధులతో సర్దుబాటు చేసి సౌకర్యాలు కల్పిస్తున్న అధికారులు తమపై చర్యలు తీసుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా కలెక్టర్ అభిలాష అభినందనలతో పాటు అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు కేజీబీవీ జిల్లా కోఆర్డినేటర్ సులోమికరణతో పాటు మండల స్థాయి అధికారులు కూడా కేజీబీవీలను తని ఖీ చేసి పడలెత్తిస్తున్నంతో విధులు నిర్వహిం చే సిబ్బంది ప్రతిరోజూ కత్తి మీద స్వాముల డ్యూటీ చేయవలసి ఉంటుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికా రులు విద్యార్థుల సంఖ్య కనుగుణంగా అదనపు వసతులు కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ
## హాస్టళ్ల పరిసరాలు, వంటగదులు, ఆహార పదార్థాల పరిశీలన
## మెనూ పాటించడంపై విద్యార్థుల నుంచి ఆరా



**రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై - 03 (ప్రజాబలం ప్రతినిధి)**జిల్లాలోని పలు ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గురువారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చిన్న బోనాల గురుకుల వసతి గృహం పెద్దూర్ లోని మహాత్మా జ్యోతి భాపూలే వసతి గృహం, తంగళ్ళపల్లి మండలం మండేపల్లిలోని మైనార్టీ బాలుర హాస్టల్, నేరెళ్లలోని బాలికల రెసిడెన్షియల్ విద్యాలయానికి కలెక్టర్ చేరుకొని ముందుగా ఆయా హాస్టళ్ల పరిసరాలు, కిచెన్, నిలువ చేసిన ఆహార పదార్థాలు, పండ్లు తదితరులు తనిఖీ చేశారు. మండేపల్లిలోని మైనార్టీ బాలుర వసతి గృహంలో సౌకర్యాలు సరిపడా లేకపోవడంతో వారికి కేంద్రీయ విద్యాలయానికి సంబంధించిన గత భవనాన్ని వినియోగించాలని సూచించారు. పెద్దూర్, మండేపల్లిలోని ఆర్ఓ ప్లాంట్లు రెండు రోజుల్లో వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు.తాజా, నాణ్యమైన కూరగాయలు, పండ్లు నిత్యం అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహార పదార్థాలు వడ్డించాలని ఆదేశించారు. హాస్టల్ ఆవరణ వంట గదులు తదితర పరిసరాలు కచ్చితంగా పరిశుభ్రంగా ఉండాలని స్పష్టం చేశారు. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరిసరాల పరిశుభ్రత కోసం మున్సిపల్, అలాగే పంచాయతీ అధికారులతో చేయించాలని సూచించారు. విద్యాలయాల్లో సంక్షేమ వసతి గృహాల్లో ఎంతమంది విద్యార్థులు ఉండవచ్చు ప్రస్తుతం ఎందరున్నారో ఆరా తీశారు. వారికి సరిపడా టాయిలెట్లు, బెడ్స్, డెస్క్ లు ఉన్నాయని ఆ విద్యాసంస్థల బాధ్యులను అడిగి తెలుసుకున్నారు. ఆయా హాస్టళ్లలో రోజు అందిస్తున్న భోజనం పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఏమైనా సామగ్రి అవసరం ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. మహిళా సంక్షేమ వసతి గృహాల్లో అందరూ మహిళా సిబ్బంది ఉండాలని, అలాగే పురుషుల సంక్షేమ వసతి గృహాల్లో పురుషులే ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు విద్యాలయాల్లో హాస్టల్లో పనిచేసే సిబ్బంది అంతా స్థానికంగానే ఉండాలని ఆదేశించారు. కూరగాయలు, పండ్లు, ఆహార పదార్థాలు నిల్వ చేసే స్టోర్ రూమ్ లలోకి కీటకాలు, ఈగలు, దోమలు రాకుండా ఎలక్ట్రిక్ మిషన్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.కలెక్టర్ వెంట జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్, డి. పి.ఆర్. ఓ.వి.శ్రీధర్, ఆయా విద్యాసంస్థల ప్రిన్సిపాల్ తదితరులు ఉన్నారు.

## 7వ చిన్న తరహా నీటి వనరుల గణనపై అధికారులకు శిక్షణ

### జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి వి.పూర్ణచందర్ రావు



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ జూలై 03 :** 7వ చిన్న తరహా,2వ నీటి వనరుల గణనపై మండల ప్రణాళిక,గణాంక అధికారులకు శిక్షణ అందించడం జరిగిందని జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి వి.పూర్ణచంద్రరావు తెలిపారు.గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మండల ప్రణాళిక,గణాంక అధికారులకు ఏర్పాటు చేసిన నీటి వనరుల గణనపై శిక్షణ కార్యక్రమానికి భూగర్భ జలశాఖ,జిల్లా నీటి పారుదల శాఖ,జిల్లా ఉద్యానవన-పట్టు పరిశ్రమ శాఖ అధికారులతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి మాట్లాడుతూ 7వ చిన్న తరహా,2వ నీటి వనరుల గణనపై మొబైల్ యాప్ ద్వారా గణన చేసే విధానంపై అధికారులకు వివరించడం జరిగిందని తెలిపారు.ఈ శిక్షణలో జిల్లాలోని అన్ని నీటి వనరులను గ్రామాల వారిగా,వనరుల వారిగా గణన చేసేందుకు రాష్ట్ర స్థాయిలో శిక్షణ పొందిన ఉప గణాంక అధికారి ద్వారా శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు.శిక్షణ పొందిన అధికారులు తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గణాంక అధికారి,డివిజనల్ ఉప గణాంక అధికారి, కార్యాలయ ఉప గణాంక అధికారి,మండల ప్రణాళిక, గణాంక అధికారులు పాల్గొన్నారు.

## పిఎంకె ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు బుక్స్ పంపిణీ

### అనాథలకు అభాగ్యులకు పేద పిల్లలకు సేవ చేయాలని సంకల్పంతో పిఎంకె ఫౌండేషన్. వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ సంస్థ ఏర్పాటు చేసి చేయూతను నందిస్తున్నారు.



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి జూలై 3** జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ ఆదేశాల మేరకు పిఎంకె ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుస్తకాలను పంపిణీ చేశారు. పిఎంకె ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేకమైన స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆపదలో ఉన్నవారికి అండగా మేమున్నామని అభయహస్తం అందిస్తున్నారు పిఎంకె ఫౌండేషన్ నిర్వాహకులు. గతంలో పాఠశాలలో ఇదే తరహాలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించడం జరిగిందని పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన చిన్నారులకు చేయూతనందిస్తున్న పీఎంకే ఫౌండేషన్ నిర్వాహకులను ప్రధానోపాధ్యాయులు దెబ్బట రవీందర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బలరాం నాయక్ ఫౌండేషన్ నిర్వాహకులు పల్లె రవి గౌడ్, రంజిత్ కుమార్ గౌడ్ ,విద్యా కమిటీ చైర్మన్ గుండ్ల రాజు, బండారి శ్రీనివాస్ యాదవ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థినులు,మహిళలు షీ టీమ్ - భరోసా

### జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే




**రాజన్న సిరిసిల్ల జిల్లా జులై 3 (ప్రజాబలం ప్రతినిధి)**విద్యార్థినులు, మహిళలు వేధింపులకు గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ భరోసా ఇచ్చారు.జిల్లాలో షీ టీమ్ బృందం కళాశాలలో, పాఠశాలల్లో, విద్యార్థినిలకు గ్రామాల్లో పని చేసే ప్రదేశాల్లో మహిళలకు ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ మహిళ చట్టలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించడం జరుగుతుంది.జూన్ నెలలో షీ టీమ్ కు వచ్చిన ఫిర్యాదులలో 02 ఎఫ్ ఐ ఆర్ లు పెట్టి కేసులు నమోదు చేసి మహిళలను, విద్యార్థినులను వేధిస్తున్న వారిని గుర్తించి వారియొక్క తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..విద్యార్థినులు,మహిళలు అభద్రత బావనికి గురైనప్పుడు భయపడొద్దని,ధైర్యంగా ముందుకు వచ్చి షీ టీం కి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని, జిల్లాలో మహిళల, విద్యార్థినిల రక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోందని ప్రధానంగా మహిళలు, విద్యార్థినిలు అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని, మీ వ్యక్తిగత సమాచారాన్ని వారితో పంచుకోవద్దని,ముఖ్యంగా సామాజిక మాద్యమాల్లో పరిచమయమ్యే వ్యక్తులతో మరింత అప్రమత్తం వుండాలని సూచించారు.మహిళలు తాము పనిచేసే ప్రదేశాల్లోగాని,మరేక్కడ్కైన లైంగిక వేధింపులకు గురౌవుతున్న,ర్యాగింగ్ లాంటి వేధింపులకు



గురౌవుతున్న మహిళలు,విద్యార్థునులు,బాలికలు మౌనంగా ఉండకుండా, ధైర్యంగా పిర్యాదు చేయాలని సూచించారు.ఎవరైనా ఆకతయులు మహిళలను,యువతులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.విద్యాసంస్థలల్లోఎవరైనా వేధించిన,రోడ్డుపై వెళ్లేటప్పుడు,పని చేసే ప్రదేశాల్లో అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనేజిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 పిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యాలు తీసుకోవడం జరుగుతుంది అని ఎస్పీ తెలిపారు.

## ఇల్లంతకుంట మండల సమాఖ్యకు ఆత్మ నిర్భర్ సంఘాతన్ అవార్డుకు ఎంపిక.

### ఇల్లంతకుంట మండల ఆదర్శ సమాఖ్యకు జాతీయస్థాయి అవార్డు.
### ఆగస్టు 15న ఢిల్లీకి రావాలని ఆహ్వానం.
### అభినందించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ.





**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఇల్లంతకుంట, ( ప్రజాబలం ),** స్వయం సహాయక సంఘాలకు విశిష్ట సేవలు అందిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఇల్లంతకుంట మండలం ఆదర్శ మహిళ సమాఖ్య జాతీయ స్థాయి అవార్డుకు ఎంపికైంది. వచ్చేనెల ఆగస్టు 15వ తేదీన ఢిల్లీలో నిర్వహించనున్న అవార్డుల ప్రధానోత్సవానికి రావలసిందిగా ఆహ్వానం అందింది. జిల్లాలోని మండల సమాఖ్య జాతీయ స్థాయి అవార్డుకు ఎంపిక అవడంపై సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది. వారిని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ప్రత్యేకంగా అభినందించారు.

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట లోని ఆదర్శ మండల సమైక్య ఎస్ హెచ్ జి స్వయం సహాయక సభ్యులకు సేవలందిస్తుంది. ఈ మండల సమాఖ్య పరిధిలో 46 విలేజ్ ఆర్గనైజేషన్ ( వివో) లు ఉండగా1103 స్వయం సహాయక సంఘాలు 11 వేలకు పైగా మహిళాలు సభ్యులుగా ఉన్నారు.

ఆర్థిక, సామాజిక సేవలు అందిస్తూ.

ఆదర్శ మండల సమాఖ్య ఆధ్వర్యంలో గత ఐదు ఏళ్లకు పైగా ఎస్ హెచ్ జి సభ్యులకు రుణాల అందించడం వాటిని క్రమం తప్పకుండా చెల్లించాలా చూడడం సభ్యులకు భీమా కల్పించడం తదితర సేవలు అందిస్తుంది. ఎస్ హెచ్ జి సభ్యులు వివిధ వ్యాపారాల్లో రాణించేలా నిరంతరం శిక్షణ, సలహాలు అందిస్తున్నారు. అలాగే సామాజిక బాధ్యత కింద అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత, నీటి వనరుల సంరక్షణ, ప్లాస్టిక్ వినియోగించవద్దని, సైబర్ మోసాలకు గురికా వద్దని తదితర అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. మహిళా సంఘాల సభ్యులు జీవనోపాధిని పెంచే కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేస్తున్నారు.

22 సి ఎల్ ఎఫ్ లు ఎంపిక.

దేశవ్యాప్తంగా ఉత్తమ సేవలందిస్తున్న మండల సమాఖ్యలకు అవార్డులు అందించేందుకు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సమాఖ్యల పనితీరును పరిశీలించారు. దీన్ దయాల్ అంత్యోదయ యోజన జాతీయ గ్రామీణ జీవనోపాధి కృషి లో భాగంగా ఉత్తమ సేవలు అందిస్తున్న మండల సమాఖ్యలను గుర్తించి ఆత్మ నిర్భర్ సంఘతన్ అవార్డు 2024 ప్రధానం చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించి 22 మహిళా సంఘాలను ఎంపిక చేసింది. అవార్డులకు దేశంలోని ఆరు రీజియన్ల పరిధిలో 22 క్లస్టర్ లెవెల్ ఫెడరేషన్లు ( సి ఎల్ ఎఫ్ )లు ఎంపిక కాగా, సదరన్ రీజియన్ కింద రాష్ట్రంలోని రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఇల్లంతకుంట మండలం ఆదర్శ సమాఖ్య రెండో స్థానంలో నిలిచి ప్రతిభ చూపింది. ఈ సందర్భంగా వారి సేవలను గుర్తించి కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ నుంచి రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖకు లేఖ అందింది. రానున్న ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర దినోత్సవం రోజున ఢిల్లీలోని ఎర్రకోట వద్ద నిర్వహించే అవార్డుల ప్రధాన ఉత్సవానికి రావాల్సిందిగా ఆహ్వానం అందింది. ఆదర్శ మండల సమాఖ్య బాధ్యులు అక్కడికి వెళ్లి అవార్డును స్వీకరించనున్నారు.

కలెక్టర్ అభినందనలు.

ఇల్లంతకుంట మండలం ఆదర్శ మహిళ సమాఖ్య ఉత్తమ సేవ ల నుంచి జాతీయస్థాయి అవార్డుకి ఎంపిక కావడంతో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి శేషాద్రి, అలాగే మండల సమాఖ్య బాధ్యులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ప్రత్యేకంగా అభినందించారు. దీనికి కృషి చేసిన సభ్యులందరికీ అభినందనలు తెలిపారు.

## దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న అఖిల భారత యాదవ మహాసభ నాయకులుమేకల మల్లి బాబు యాదవ్ చిత్తారు సింహాద్రి యాదవ్



**ఖమ్మం ప్రతినిధి జులై 03 (ప్రజాబలం)** వైరా మండలం కేజీ సిరిపురం గ్రామానికి చెందిన కూరాకుల నాగేశ్వరరావు ఇటీవల అనారోగ్యంతో మరణించడం వలన జరిగినవారి దశదిన కర్మ కార్యక్రమ లో అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ లు పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. , వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుమారులు కూరాకుల కొండయ్య కూరాకుల రాంబాబు పరామర్శించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యాదవులు గొర్రెల సంఘాల అభివృద్ధి గురించి చర్చించగా ముందుగా యాదవుల మంతా కలహాలు విమర్శలు మానుకొని ఐకమత్యంగా ఉండాలని, అసలే ఈ రోజులలో విభజించి పాలించు రాజకీయాలు జరుగుతున్నాయని, మనం ఐక్యంగా లేనప్పుడు ఎదుటివారు చులకనగా చేసి మాట్లాడే అవకాశం ఉందని, దీన్ని దృష్టిలో పెట్టుకొని యాదవ సంఘాల అభివృద్ధి కార్యక్రమాల కోసం రాజకీయాలు వర్గాలకతీతంగా పాల్గొనాలని మల్లి బాబు యాదవ్ పిలుపునిచ్చారు. ఇటీవల హైదరాబాదులో జరిగిన యాదవ సంఘాల హక్కుల కోసం అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ధర్నా కార్యక్రమం జరిగిందని, మన జిల్లా తరపున అఖిల భారత యాదవ మహాసభ నాయకులతోపాటు ఇతర సంఘాల నాయకులు కూడా పాల్గొన్నారని, ఇకనుంచైనా మనమంతా ఐకమత్యంగా ఉంటే మన హక్కుల్ని సాధించుకోవచ్చని సింహాద్రి యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలో గంగదేవుల నరసయ్య,బట్టు రాఘవయ్య, వాకధాని కొండలరావు ఇమ్మడి వీరభద్రం నాగనబోయిన కృష్ణ వాకధాని కోటేశ్వరరావు పొదిల రామారావు, పల్లెబోయిన శ్రీను, బంధుమిత్రులు యాదవులు మరియు తదితరులు పాల్గొన్నారు

## సన్ రైస్ హాస్పిటల్ కరీంనగర్ వారిచే ఉచిత క్యాంప్



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ జూలై 03 :** మంచిర్యాల నియోజకవర్గం దండేపల్లి మండలంలోని కన్నెపల్లి గ్రామంలో గడికొప్పులా కమలాకర్ ఆధ్వర్యంలో సన్ రైజ్ హాస్పిటల్ కరీంనగర్ వారిచే ఉచిత క్యాంప్ నిర్వహించారు.ఈ క్యాంప్ లో 250 మందికి ఉచిత పరీక్ష లు,నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్ డి డాక్టర్,డాక్టర్స్ సిస్టర్స్ గ్రామ ప్రజలు,నాయకులు పాల్గొన్నారు.

## అతివేగం. నిండు ప్రాణం బలి

పరిగి వికారాబాద్ జిల్లా పరిగి మండలం రంగంపల్లి శివారులో హైదరాబాద్- బీజాపూర్ నేషనల్ హైవే163పై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. గుర్తు తెలియని వాహనం బైకును ఢీకొనడంతో బైక్ పై ఉన్న వ్యక్తి (యువకుడు) అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని రోడ్డు ప్రమాదాన్ని పరిశీలించారు. ఏదో పెద్ద వాహనం ఢీకొనడంతో బైక్ పై ఉన్న వ్యక్తి మృతి చెందినట్లు అనుమానిస్తున్నారు. తీవ్ర గాయాలతో మృతి చెందిన వ్యక్తి మృతదేహాన్ని పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి పరిగి పోలీసులు తరలించారు. మృతుడు రూప్ ఖాన్ పెట్ గ్రామానికి చెందిన అస్లాం (24) గా గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## డాక్టర్ చందు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ




**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి జూలై 3** ఈరోజు వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గంద్రపల్లి గ్రామంలో గల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయంలో డాక్టర్ చందు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ హుజురాబాద్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ వైద్య శిబిరంలో దగ్గు, జలుబు వంటి చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న 21 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా విద్యాలయంలోని బాలికలకు డాక్టర్ చందు వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, రక్త హీనత వల్ల వచ్చే ఆరోగ్య సమస్యల గురించి, సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు, టైఫాయిడు, జాండిస్ మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం, వ్యాధుల లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి క్లుప్తంగా బాలికలకు వివరించి చెప్పినారు. చేతుల పరిశుభ్రత గురించి మరియు హ్యాండ్ వాష్ చేసే పద్ధతులు గురించి చెప్పినారు. బయటి తిను బండారాల జోలికి పోకుండా, మంచి పోషక పదార్తాలు తీసుకోవాలన్నారు. ఆకుకూరలు, పాలు, పండ్లు మరియు గ్రుడ్లు తీసుకున్నట్లయితే రక్త హీనత రాకుండా ఉంటుంది అన్నారు. ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే గవర్నమెంట్ హాస్పిటల్ కి వచ్చి పరీక్షలు చేహించుకోవాలని బాలికలకు సూచించారు. అలాగే వసతి గృహంలోని వంటగదిని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని,పాఠశాల ప్రాంగణంలో నీరు నిల్వ ఉండకుండా,పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. ఈ కార్యక్రమములో డాక్టర్ చందు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ, ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ ఝాన్సీ,హెల్త్ ఎడ్యుకేటర్స్ పంజాల ప్రతాప్ గౌడ్,మోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఇందిరా, సూపర్ వైజర్ కుసుమ కుమారి, పంచాయతీ సెక్రెటరీ రాము,ఏఎన్ఎం మనీ,ఆశా కార్యకర్తలు సంపూర్ణ,దీపిక, పుష్పలత మరియు,ఉపాధ్యాయురాళు ,,,విద్యాలయ బాలికలు పాల్గొన్నారు

# బహిరంగ సభను విజయవంతం చేయండి

## దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి జూలై 3** 4వ తారీఖున సాయంత్రం నాలుగు గంటలకు ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐసిసి అధ్యక్షులు శ్రీ మల్లిఖార్జున ఖర్గే హైదరాబాద్ వస్తున్నందున ఎల్బి స్టేడియంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఇల్లందకుంట చైర్మన్ ఇంగిలే రామారావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ జనరల్ సెక్రటరీ వేణుగోపాల్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అన్ని శాఖల మంత్రులు హాజరుకానున్నారు. కావున 18 గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అనుబంధ సంఘాల అధ్యక్షులు రావాలని పిలుపునిచ్చారు. జై బాపు,జై భీమ్ ,జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా ఆత్మీయ సమ్మేళనంకు రావాలని కాంగ్రెస్ పార్టీ చరిత్రలో గ్రామ శాఖ అధ్యక్షులు కలవడం సువర్ణ అవకాశం అన్నారు. కేంద్రంలో మళ్లీ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి ఇప్పటినుండే కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా వచ్చి కాంగ్రెస్ పార్టీ కోసం అధికారంలోకి తేవడానికి కష్టపడి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తలు గోడిషాల పరమేష్, చిరంజీవి, గోపాల్ రెడ్డి ,శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు, వాతావరణ కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ మొక్కలను, విరివిరిగా నాటాలని పరకాల శాసనసభ్యులు రేవూరు ప్రకాశ్ రెడ్డి అన్నారు.



**దామర మండల ప్రతినిధి (ప్రజాబలం) : జులై 3** గురువారం దామర మండల ఓగులాపూర్ గ్రామంలోని సైలని బాబా దర్గాలో అధికారులు, పీఠాధిపతి హజాత్ పీర్ హాజ్ మహ్మద్ అబ్దుల్ హమీద్ షామియా మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరకాల శాసనసభ్యులు ప్రకాష్ రెడ్డి మన మహోత్సవంలో భాగంగా మొక్కలను నాటారు, అంతకు ముందు దర్గాలో ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా మొక్కలను నాటి, వాటిని సంరక్షించే బాధ్యత తీసుకొని భవిష్యత్ తరాలకు మంచి వాతావరణాన్ని అందించి, మొక్కల తోటే మానవ మనుగడ సాధ్యమవుతుందని, వాతావరణ సమతుల్యాన్ని కాపాడేందుకు. విరివిగా చెట్లను పెంచాలని అన్నారు వాతావరణం ఆహ్లాదకరంగా ఉండడానికి ప్రధాన కారణం చెట్లు, పచ్చదనం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వనమామ ఉత్సవ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలన్నారు. మనం అందరం కలిసి చెట్లను పెంచి పచ్చని భవిష్యత్తును నిర్మిద్దాం అని అన్నారు.



# గోవిందరాజస్వామి ఆలయం వద్ద అగ్నిప్రమాదం

తిరుపతి శ్రీ గోవిందరాజస్వామి వారి ఆలయం వద్ద అగ్నిప్రమాదం సంభవించింది. బుధవారం అర్థరాత్రి ప్రాంతంలో ఆలయం ప్రవేశద్వారం వద్ద ఉన్న దుకాణాల పందిళ్లకు మంటలు అంటుకున్నాయి. ఈ మంటల్లో పందిళ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే రెండు ఫైర్ ఇంజన్లు ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చాయి. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. గతంలో కూడా ఇదే ప్రాంతంలో ఒక ఫోటో స్టూడియో అగ్నికి ఆహుతి అయింది.

# విద్యారంగ బలోపేతం దిశగా ప్రభుత్వం చర్యలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 03** : విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని జైపూర్ మండలం పౌనూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల,అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, విద్యాబోధన,మధ్యాహ్న భోజన సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలను కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రతి పాఠశాలలో త్రాగునీరు,విద్యుత్,మూత్రశాలలు, ప్రహారీగోడ,వంటశాల ఇతర అన్ని మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలని, ఆహారం తయారీ సమయంలో నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు,నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని,శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వర్షాకాలం కావడంతో పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని,బడి బయట పిల్లలు,మధ్య బడి మానివేసిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులతో మాట్లాడి తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లల ఎత్తు,బరువు,కొలతలు స్వయంగా పరిశీలించారు. శారీరక,మానసిక ఎదుగుదల లోపం ఉన్న పిల్లలను గుర్తించి వారికి సకాలంలో ఆహారం,అవసరమైన మందులు అందించి సాధారణ స్థితికి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. శివ్వారం గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి తరగతి గదులు,వంటశాల,పరిసరాలను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని,లబ్దిదారులు చేపట్టిన నిర్మాణ దశలకు అనుగుణంగా బిల్లులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. డి.సి.ఎం.ఎస్.ఫార్మర్ సర్వీస్ సెంటర్ను సందర్శించి ఎరువులు,విత్తనాల స్టాకు నిల్వలు,రిజిస్టర్లను పరిశీలించారు. కేంద్రంలో ఉన్న స్టాకు నిల్వలు,ధరల వివరాలను ప్రదర్శించాలని,రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని, రైతులు కొనుగోలు చేసి వాటికి సంబంధించి రశీదు తప్పనిసరిగా అందించాలని తెలిపారు. అనంతరం గంగిపెల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పైలెట్ ప్రాజెక్టులో నిర్మితమవుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మండల కేంద్రంలోని తహశిల్దార్,మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలను సందర్శించి రిజిస్టర్లు,రికార్డులను పరిశీలించారు. రేషన్ కార్డుల కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన లబ్దిదారులకు కార్డులు జారీ చేయాలని చేశారు. వివిధ రకాల భూ సమస్యలపై ప్రభుత్వం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి రికార్డులతో సరి చూసి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల తహశిల్దార్ వనజారెడ్డి,మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. సత్యనారాయణ, సంబంధిత అధికారులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్దిదారులకు రేషన్ కార్డులు జారీ చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 03** : రేషన్ కార్డులు కొరకు దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హత గల లబ్దిదారులకు రేషన్కార్డులను జారీ చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలోని తహశిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి దరఖాస్తుల ప్రక్రియ, రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్కార్డుల కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల ప్రకారం అర్హులైన లబ్దిదారులకు మాత్రమే రేషన్కార్డులు జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధికారులు,సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని,వివిధ రకాల ధృవపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించారు. స్థానిక ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేస్తుందని, పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. దాంపూర్ గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ఇంటి నిర్మాణం చేపట్టాలని,లబ్దిదారులు నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. నిర్మాణ స్థాయికి అనుగుణంగా బిల్లులు చెల్లించడం జరుగుతుందని, బేస్మెంట్ స్థాయి వరకు పూర్తి అయిన బిల్లులు సంబంధిత లబ్దిదారుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని తెలిపారు. గ్రామంలో నివాసాలకు అందుతున్న మిషన్ భగీరథ నీటి సరఫరా ప్రక్రియను పరిశీలించారు. ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీరు అందించాలని,వాటర్ ట్యాంక్లు,మోటార్లు,పైప్లైన్ల లీకేజీ సమస్యలను తక్షణమే పరిష్కరించి నీటి సరఫరాను,పున:రుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని, ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తలను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలని,అంతర్గత రహదారులు,మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపర్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహశిల్దార్ సదానందం, మండల పంచాయతీ అధికారి సతీష్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదేలును పరామర్శించిన బిజెపి నాయకులు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూలై 3** :ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న చెన్నూరు మాజీ శాసనసభ సభ్యులు, మాజీ విఫ్ నల్లాల ఓదెలుని గురువారం వారి స్వగృహానికి వెళ్లి బిజెపి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్ పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యేని పరామర్శించిన వారిలో మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి అందుగుల శ్రీనివాస్, సీనియర్ నాయకులు దీవి దీక్షితులు, దేవరనేని సంజీవ రావు, పట్టణ అధ్యక్షులు సప్పిడి నరేష్, గిర్నాటి జనార్ధన్ ధారా రవి సాగర్, ఉపాధ్యక్షులు శనిగారపు శ్రీనివాస్, సంతోష్, సత్యంబాబులు ఉన్నారు.

# వేములవాడలో అఖిలభారత వేద శాస్త్ర సదస్సు.

## చతుర్వేద స్మార్త పరీక్షల ప్రారంభానికి హాజరైన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, తుని పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామి.





**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** వేములవాడ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ రాజరాజేశ్వర వేద ఆగమ సంస్కృత విద్యాలయ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా మొట్టమొదటిసారిగా నిర్వహిస్తున్న శ్రీ పార్వతి రాజరాజేశ్వర అఖిల భారత వేద శాస్త్ర స్మార్త ఆగమ విద్వత్ సదస్సు.

విద్వత్ సదస్సు లో భాగంగా వేద పండితులకు చతుర్వేద స్మార్త పరీక్షలు.

హాజరుకానున్న దేశవ్యాప్త వేద పండిత విద్యార్థులు.

పరీక్షల ప్రారంభం కోసం ముఖ్యఅతిథిగా పాల్గొన్న వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, తుని పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామి మరియు ఆలయ ఈవో రాధాబాయి.

శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామి, విప్ ఆది శ్రీనివాస్.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస మాట్లాడుతూ.

దేశవ్యాప్తంగా వేద పండిత విద్యార్థులకు నిర్వహించే చేతుర్వేద స్మార్త పరీక్షలు తెలంగాణ రాష్ట్రంలో వేములవాడలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

తుని పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామి వారికి ఈ ప్రాంత ప్రజల తరఫున స్వాగతం పలుకుతున్నామన్నారు. ఈరోజు సుదినంగా భావిస్తున్నామన్నారు. నాలుగు వేదాలు చదివే పాఠశాల ఒక వేములవాడలోనే ఉంది అన్నారు. వేద పండితులకు జాతీయస్థాయిలో నిర్వహించే పరీక్షలు శ్రీ రాజరాజేశ్వర స్వామి సన్నిధిలో నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇదివరకు తిరుమల తిరుపతిలో నిర్వహించే పరీక్షలు నేడు రాజన్న సన్నిధిలో నిర్వహించి వారికి పట్టాలు పంపిణీ చేయడం మన ప్రాంతం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఇందుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భారతదేశ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక, హైందవ సంస్కృతిలోని వేదాలను ప్రపంచంలోని ఇతర దేశాలు ఆచరిస్తున్నాయి అన్నారు. రాజన్న ఆశీస్సులతో దేవాలయ విస్తరణ, అభివృద్ధి చేస్తున్న మన్నారు. ప్రజా ప్రభుత్వం ఆలయ అభివృద్ధికి మొదటి దశలో 150 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. స్వామివారి ఆశీస్సులతో

శ్రీ శ్రీ శ్రీ సచ్చిదానంద స్వామి మాట్లాడుతూ శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం ప్రముఖ క్షేత్రంగా విరాజిల్లుతుంది అన్నారు. చాలాసార్లు ఆ స్వామి వారిని దర్శించుకోవడం జరిగిందని తెలిపారు. రాజన్న ఆలయానికి చాలా ప్రాచీన ప్రాముఖ్యత కలిగి ఉంది అన్నారు. ప్రభుత్వం తలపెట్టిన రాజన్న ఆలయ విస్తరణ ఎలాంటి ఆటంకం లేకుండా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో జరగాలని కోరుకున్నారు. స్వామి వారి దర్శనం కోసం వచ్చే భక్తులకు మెరుగైన వసతులు, దర్శన భాగ్యం కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నందుకు అభినందనలు తెలుపుతున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో రాజన్న ఆలయ అధికారులు పాల్గొన్నారు.

ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన కోరుకున్నారు. వేలాదిగా తరలివచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పించడం కోసం కృషి చేస్తున్నామన్నారు. రాజన్న ఆలయాన్ని నాలుగు ఎకరాల్లో విస్తరణ చేస్తున్నామని తెలిపారు. ఇలాంటి సందర్భంలో జాతీయ స్థాయిలో నిర్వహించే వేద పరీక్షలు వేములవాడ రాజన్న సన్నిధిలో నిర్వహించడం శుభసూచకం అన్నారు. దీనితో రాజన్న ఆలయానికి మరింత ప్రచారం లభిస్తుంది అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నిర్మిస్తున్న నాలుగు గోశాలలో వేములవాడలో ఒకటి నిర్మిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో సువిశాలమైన గోషాల నిర్మాణానికి 40 ఎకరాల స్థల సేకరణ చేయడం జరిగిందని తెలిపారు. త్వరలోనే అధునాతన గోశాల నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు. గత అసెంబ్లీ సమావేశంలో వేములవాడలో వేద యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరడం జరిగిందని తెలిపారు.

# ఆత్మ నిర్బర్ సంఘాతన్ అవార్డుకు ఇల్లంతకుంట మండల సమాఖ్య ఎంపిక

## ఉత్తమ సేవలందిస్తున్న ఇల్లంతకుంట మండల ఆదర్శ సమాఖ్యకు జాతీయస్థాయి అవార్డు

## ఆగస్టు 15న దేశ రాజధానికి రావాలని ఆహ్వానం

## అభినందించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై – 03 (ప్రజాబలం ప్రతినిధి)**స్వయం సహాయక సంఘాలకు విశిష్ట సేవలందిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటున అందిస్తున్న రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఇల్లంతకుంట మండల ఆదర్శ మహిళా సమాఖ్య జాతీయస్థాయి అవార్డుకు ఎంపికైంది. వచ్చే నెల ఆగస్టు 15వ తేదీన ఢిల్లీలో నిర్వహించనున్న అవార్డుల ప్రధాన ఉత్సవానికి రావాల్సిందిగా ఆహ్వానం అందింది. జిల్లాలోని మండల సమాఖ్య జాతీయస్థాయి అవార్డుకు ఎంపిక అవడంపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది. వారిని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రత్యేకంగా అభినందించారు.రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంటలోని ఆదర్శ మండల సమాఖ్య ఎస్ హెచ్ జి స్వయం సహాయక సభ్యులకు సేవలందిస్తోంది. ఈ మండల సమాఖ్య పరిధిలో 46 విలేజ్ ఆర్గనైజేషన్(వీ ఓ)లు ఉండగా 1103 స్వయం సహాయక సంఘాలు 11వేలకు పైగా మహిళలు సభ్యులుగా ఉన్నారు.ఆర్థిక, సామాజిక సేవలు అందిస్తూ.. ఆదర్శ మండల సమాఖ్య ఆధ్వర్యంలో గత ఐదేళ్ల కు పైగా ఎస్ హెచ్ జి సభ్యులకు రుణాలు అందించడం వాటిని క్రమం తప్పకుండా చెల్లించేలా చూడడం సభ్యులకు భీమా కల్పించడం తదితర సేవలు అందిస్తుంది. ఎస్ హెచ్ జీ సభ్యులు వివిధ వ్యాపారాల్లో రాణించేలా నిరంతరం శిక్షణ, సలహాలు అందిస్తున్నారు. అలాగే సామాజిక బాధ్యత కింద అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత, నీటి వనరుల సంరక్షణ ప్లాస్టిక్ వినియోగించవద్దని, సైబర్ మోసాలకు గురి కావద్దని తదితర అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు మహిళా సంఘాల సభ్యులు జీవనోపాదులు పెంచే కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేస్తున్నారు.

22 సీఎల్ఎఫ్ లు ఎంపిక దేశవ్యాప్తంగా ఉత్తమ సేవలందిస్తున్న మండల సమాఖ్యలకు అవార్డులు అందించేందుకు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సమాఖ్యల పనితీరును పరిశీలించారు. దీన్ దయాల్ అంత్యోదయ యోజన జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ లో భాగంగా ఉత్తమ సేవలు అందిస్తున్న మండల సమాఖ్య లను గుర్తించి ఆత్మ నిర్బర్ సంఘాతన్ అవార్డు 2024 ప్రధానం చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించి 22 మహిళా సంఘాలను ఎంపిక చేసింది. అవార్డులకు దేశంలోని ఆరు రీజియన్ల పరిధిలో 22 క్లస్టర్ లెవెల్ ఫెడరేషన్ల(సీఎల్ ఎఫ్)లు ఎంపిక కాగా.. సదరన్ రీజియన్ కింద రాష్ట్రంలోని రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఇల్లంతకుంట మండల ఆదర్శ సమాఖ్య రెండో స్థానంలో నిలిచి ప్రతిభ చూపింది. ఈ సందర్భంగా వారి సేవలను గుర్తిస్తూ కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ నుంచి రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖకు లేఖ అందింది. రానున్న ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఎర్రకోట వద్ద నిర్వహించనున్న అవార్డుల ప్రదాన ఉత్సవానికి రావలసిందిగా ఆహ్వానం అందింది. ఆదర్శ మండల సమాఖ్య బాధ్యులు అక్కడికి వెళ్లి అవార్డును స్వీకరించనున్నారు.

కలెక్టర్ అభినందనలు

ఇల్లంతకుంట మండలం ఆదర్శ మహిళా సమాఖ్య ఉత్తమ సేవలందించి జాతీయస్థాయి అవార్డుకు ఎంపికవడంతో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి శేషాద్రి, అలాగే మండల సమాఖ్య బాధ్యులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రత్యేకంగా అభినందించారు. దీనికి కృషి చేసిన సభ్యులందరికీ అభినందనలు తెలిపారు.

# రాజన్న ఆలయ ప్రాంగణంలో ఉన్న హజరత్ బాబా సమాధిని తొలగించాలి, రాజన్న భక్తుడు మారవేణి రంజిత్ కుమార్ డిమాండ్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఉన్న హాజరత్ బాబా సమాధిని తొలగించాలని మారవేణి రంజిత్ కుమార్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు రిజిస్టర్ పోస్టు ద్వారా వినతిపత్రం పంపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర శివలింగంపై మూత్ర విసర్జన చేసిన హజరత్ బాబా సమాధిని దేవాలయ ప్రాంగణంలో ఉంచడం హిందూ ధర్మాన్ని కించపరిచే చర్య, ఇది ఆలయ పవిత్రతకు మంగళకరం అని అన్నారు.

ఇలాంటి వ్యక్తి సమాధి చుట్టూ మజార్ ధోరణిలో ప్రార్థనలు, మతపరమైన నినాదాలు జరుగుతుండడం ఆలయ ఆగమ నియమాలకు విరుద్ధమని, హిందూ భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందన్నారు. దేవాలయ ప్రాంగణంలో అ ప్రామాణిక నిర్మాణాలు, మతసామరస్యాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

అలాగే ఖురాన్ ప్రకారం అల్లా ఒక్కడే దేవుడు అని చెప్పబడిన తరుణంలో ముస్లింలే ఇటువంటి మజార్ నిర్మాణాలను సమర్థించలేరు. కనుక మతాల మధ్య బాహ్య ఉద్రేకాలకు తావివ్వకుండా, మతాల గౌరవాన్ని పరిరక్షించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని రంజిత్ కుమార్ కోరారు.


అలాగే ఆలయ పరిసరాల్లో ఉన్న ఈ సమాధిని ఇతర అనుకూల ప్రదేశానికి తరలించి, ఆ ప్రాంతాన్ని పూర్తిగా హిందూ సంప్రదాయాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రిని కోరడం జరిగింది.

ఇది హిందూ భక్తుల మనోభావాలకు గౌరవం కల్పించడమే కాక, మతసామరస్యాన్ని పరిరక్షించే చర్య కూడా అవుతుందని ఆయన స్పష్టం చేశారు.

# పర్యావరణ పరిరక్షణకు, వాతావరణ కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ మొక్కలను విరివిరిగా నాటాలి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



**దామెర మండల ప్రతినిధి (ప్రజాబలం) జులై 3 :** గురువారం దామర మండలం ఓగులాపూర్ గ్రామంలోని సైలని బాబా దర్గాలో దర్గా పీఠాధిపతి హజ్రత్ పీర్ హాజి ముహమ్మద్ అబ్దుల్ హమీద్ షా మియ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు వన మహోత్సవంలో భాగంగా మొక్కలను నాటారు. అంతకుముందు దర్గాలో ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను నాటి,వాటిని సంరక్షించే బాధ్యత తీసుకొని, భవిష్యత్ తరాలకు మంచి వాతావరణాన్ని అందించాలన్నారు. మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని, వాతావరణ సమతుల్యాన్ని కాపాడేందుకు విరివిరిగా చెట్లను పెంచాలన్నారు. వాతావరణం ఆహ్లాదకరంగా ఉండడానికి ప్రధాన కారణం పచ్చదనం అని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వనమహోత్సవ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలన్నారు.మనందరం కలిసి ఈ బాధ్యతను నిర్వహిద్దాం , పచ్చని భవిష్యత్తును నిర్మిద్దాం అని అన్నారు.



# ఇల్లందకుంట మండల నూతన ఎస్సైగా ఎం క్రాంతి కుమార్ బాధ్యతలు స్వీకరించారు.

ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతి పద్ధతులకు భద్రతల పరిరక్షణ కొరకై కృషి చేస్తామన్నారు అసాంఘిక కార్యక్రమాలు,మత్తు పదార్థాలు ,జూదం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.రాబోకాలంలో స్థానిక సంస్థలు ఎన్నికల దృశ్యం గ్రామాలలో ప్రజలు సోదర భావంతో మేదలాలని విజ్ఞప్తి చేశారు.వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని మరియు అత్యవసర సమయంలో 100 కి ఫోన్ చేయాలని ప్రజలకు ఏదైనా సమస్య ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసువారికి ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# ఏసీపీ మాధవిని మర్యాదపూర్వకంగా కలిసిన జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గుడిపాటి సరిత జయపాల్ రెడ్డి




**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి జూలై 3**హుజూరాబాద్ ఏసీపీ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన వాసంశెట్టి మాధవి ని జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గుడిపాటి సరిత – జయపాల్ రెడ్డి లు మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ ని శాలువాతో సన్మానించి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సరిత జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. శాంతిభద్రతలను కాపాడటంలో మాధవికి మంచి పేరు ఉందని, అలాగే భవిష్యత్ లో మరింత పేరు ప్రఖ్యాతలు పొందాలని ఆకాంక్షించారు. అనంతరం ఈ నెల 7న మండలంలోని చెల్పూర్ లో జరిగే కంటి వైద్య శిబిరానికి హాజరు కావాలని ఏసీపీని కోరారు.

# వై.ఎస్.ఆర్ స్ఫూర్తి ఫౌండేషన్ ద్వారా జయంతికి ఏర్పాట్లు




**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 3 జూలై 2025**వై.ఎస్.ఆర్ గా ప్రసిద్ధి చెందిన యెదుగూరి సందింటి రాజశేఖర రెడ్డి 2004 నుండి 2009 వరకు ఆంధ్రప్రదేశ్ 14వ ముఖ్య మంత్రిగా పని చేయడమే కాకుండా కడప నుండి నాలుగు పర్యాయాలు లోక్ సభకు, పులివెందుల నుండి శాసనసభకు ఆరు పర్యాయాలు ఎన్నికయ్యారు. వై.ఎస్.ఆర్ ఒక మానవత వాది, సంకల్ప బలంతో జాతి మత రాజకీయ పార్టీలకు అతీతంగా, సమ సమాజాన్నికి సమకాలిన న్యాయం పాటిస్తూ విద్యార్థులకు ఫీస్ రీయింబర్స్మెంట్, రైతు బాగోగులను కోరుతూ జలయజ్ఞం, ప్రజా సంక్షేమ పథకాలుగ ఆరోగ్య శ్రీ, 108 అంబులెన్స్, పి.వి ఎక్స్ప్రెస్ వే, హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ తది తర అభివృద్ధి కార్యక్రమాలు మొదలు పెట్టడమే కాకుండా ఐ.టీ సెక్టార్ ను మొదలు పెట్టి సేవాభావంతో ముందుకు సాగాలని కోరుకున్న గొప్ప నాయకుడు. మనం మారాలి సమాజాన్ని మార్చాలి అనే సదుద్దేశంతో వై.ఎస్.ఆర్ స్ఫూర్తి ఫౌండేషన్ ను స్థాపించడం జరిగినదని సభ్యులు ఈశ్వర్ ప్రసాద్ రెడ్డి, ఏ.పి. రెడ్డి,





సుబ్రమణ్యం రెడ్డి, రాఘవ రెడ్డి, నరసింహ రెడ్డి, గిరిధర్, రాజశేఖర్ రెడ్డి, తిప్ప రాజులు తెలుపుతూ 16 సంవత్సరముల క్రితం 2009 సెప్టెంబర్ 2న పరమపదించిన వై.ఎస్.ఆర్ నీ మదిలో తలచుకుంటు దైవం మానవ రూపేణ పేరుతో 2025 జూలై 8 మంగళవారం రోజున సాయంత్రం 4 గంటలకు హైటెక్ సిటీ పరిధి లోని బుట్ట కన్వెన్షన్ లో వై.ఎస్.ఆర్ 76 వ జయంతిని పురస్కరించుకొని ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడానికి గాను కార్యాచర్య ప్రణాళిక రూపొందించ డానికి గురువారం రోజున డాలర్ హిల్స్ లో రామ సుబ్బారెడ్డి, బొమ్ము ఉపేందర్నాథ్ రెడ్డి ల ఆధ్వర్యంలో సంస్థాగత అంతర్గత సమావేశం నిర్వహించ బడింది, అందులో సీతారం ధూళిపాళ, అందె లక్ష్మణ్ రావు, ఆరిఫ్ మహమ్మద్, సాగర్, బొడ్డు శ్రీధర్, చంద్రమోహన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, విద్యాసాగర్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, అంజి రెడ్డి, మంజు, దేవి తది తరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## జోగిపేట ఎస్ఐ పాండు



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (జులై 03 ప్రజాబలం )**సంగారెడ్డి జిల్లా : సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులతో స్నేహం చేసి మోసపోకూడదని, జోగిపేట ఎస్ఐ సిహెచ్, పాండు,అన్నారు, అందోల్ బాలుర ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సును నిర్వహించారు, ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దేవదాస్, అధ్యక్షత వహించారు, ఈ సందర్భంగా ఎస్ఐ ప్రసంగిస్తూ, సైబర్ క్రైమ్, డ్రగ్స్, పోక్స్ చట్టం, బాల్య వివాహాలకు సంబంధించి అవగాహన కల్పించారు, అత్యవసరంగా పోలీస్ సేవలు కావలసి వచ్చినప్పుడు,100 నంబర్ కు,డయల్ చేయాలని సూచించారు, విద్యార్థులు పెడదారి పట్టి జీవితాలను నాశనం చేసుకోవద్దు అన్నారు, విద్యాసంస్థల్లో డ్రగ్స్ వినియోగిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయని, డ్రగ్స్ వినియోగంతో బానిసలుగా మారి, మన ఆరోగ్యం మన అదుపులో ఉండదన్నారు , మైనర్లను లైంగికంగా వేధించడం వల్ల పోక్స్ కేసు నమోదు అయ్యే అవకాశం ఉంటుందన్నారు, ప్రతి ఒక్కరూ చట్టాల గురించి అవగాహన పెంచుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు....

# ఫ్రిజ్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం జులై 03 :** లక్షెట్టిపేట పట్టణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల సమీపంలో గల రిటైర్డ్ ఉపాధ్యాయులు ధనలక్ష్మి ఇంట్లో గురువారం ఫ్రిజ్ షార్ట్ సర్క్యూట్ కావడంతో మంటలు చెలరేగి వంట గదిలో ఉన్న సామాన్లన్నీ కాలిపోయాయి.వివరాల ప్రకారం ఇంట్లో ఎవరూ లేకపోవడంతో, ఇంట్లో నుండి పొగ రావడంతో సమీప ప్రజలు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఎస్సై గోపతి సురేష్ పోలీస్ సిబ్బందితో వెళ్లి ఇంటి తాళాలు పగలగొట్టి మంటలు ఆర్పడంతోపాటు వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో ఫైర్ ఇంజన్ సిబ్బందివచ్చి మంటలు ఆర్పారు.విషయం తెలుసుకున్న ఇంటి యజమాని అశ్విన్ వచ్చేసరికి మంటలు ఆర్పేశారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

## -సంక్షేమ వసతి గృహాలను తనిఖీ చేసిన ఎస్సీఈడీ చాతరాజుల దుర్గాప్రసాద్



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూలై 3** :తెలంగాణ సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో ఉంటూ చదువుకుంటున్న విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని సాంఘీక సంక్షేమ శాఖ ఈడి చాతరాజుల దుర్గాప్రసాద్ అన్నారు. మందమర్రి పట్టణంలోని పాత బస్టాండ్ లో గల సాంఘిక సంక్షేమ బాలికల కళాశాల వసతి గృహాన్ని, భాగ్యనగర్ కాలనీలో గల సాంఘిక సంక్షేమ బాలుర కళాశాల వసతి గృహాన్ని, శ్రీపతి నగర్ లో గల సాంఘిక సంక్షేమ బాలుర పాఠశాల వసతి గృహాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు రికార్డులను, విద్యార్థులకు అందిస్తున్న భోజన వివరాలను ఆయన పరిశీలించారు. సంక్షేమ వసతి గృహాలలో చదువుకునే విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను అందించాల్సిన బాధ్యత హాస్టల్ వార్డెన్ లదేనని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని వంట గది, హాస్టల్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు ఆరోగ్యపరంగా ఎలాంటి ఇబ్బందులు కలగవద్దని ఆయన సూచించారు. నిత్యం విద్యార్థులతో మమేకమై వారి బాగోగులు చూడాలని అన్నారు. వీరి వెంట ఏ.ఎస్.ఓ రవీందర్, వార్డెన్ లు తిరుమల, కిషోర్, శ్రీనివాస్ లు ఉన్నారు.



# వర్షాలతో జాగ్రత్తలు పాటించాలి

## పుల్కల్ ఎస్ఐ ఎన్, విశ్వజన్ ,



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి జులై 03 (ప్రజాబలం )**సంగారెడ్డి జిల్లా : ఉమ్మడి పుల్కల్ మండల పరిసర ప్రాంత ప్రజలకు పుల్కల్ ఎస్ఐ, ఎన్,విశ్వజన్, తెలియజేయునది ఏమనగా, వర్షాకాలం నేపథ్యంలో మీ ఇంట్లో తడి చేతులతో విద్యుత్ స్విచ్ బోర్డులను, మరియు విద్యుత్ పరికరాలను తాకరాదని, సింగూరు పరిసర ప్రాంత లోతట్టు ప్రాంతంలోకి వెళ్ళరాదని, మరియు వ్యవసాయ బోరు బావుల వద్ద తడిచేతులతో, స్టార్టర్ బాక్సులను సర్వీస్ వైర్లను ముట్ట రాదని తెలిపారు, అలాగే మీ ఇంటి వద్ద గాని,వ్యవసాయ బోరు బావి వద్ద గాని, విద్యుత్ సమస్య ఉంటే, వెంటనే సంబంధిత విద్యుత్ లేదా పోలీస్ సిబ్బందికి సమాచారం ఇచ్చి, సరి చేయించుకోగలరని, అలాగే మీ ఇంటి వద్ద ఉన్న విద్యుత్ స్తంభాలను వర్షం పడుతున్నప్పుడు తాకరాదని, చిన్నపిల్లలను వర్షంలో బయటికి పంపరాదని, పుల్కల్ ఎస్ఐ ఎన్,విశ్వజన్,తెలిపారు.....

# పాఠశాలకు డ్యూయల్ డెస్కులు అందజేసిన బ్లూ డాన్ ఆర్గనైజేషన్



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూలై 3:**విద్యార్థులకు అభ్యాసంలో సౌకర్యం కల్పించే ఉద్దేశంతో బ్లూ డాన్ సంస్థ ఆధ్వర్యంలో 50 డ్యూయల్ డెస్కులు స్థానిక ప్రభుత్వ పాఠశాల(ఒర్రెగడ్డ)కు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాధికారి యాదయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఇటువంటి సేవా కార్యక్రమాలు ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంలో ఎంతో సహాయపడతాయని, బ్లూ డాన్ సంస్థ విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని చూపిన సంఘసేవా దృక్పథం అభినందనీయమని పేర్కొన్నారు. బ్లూ డాన్ సంస్థ ప్రతినిధులు
విదు మౌళి, శ్రీకాంత్ లు మాట్లాడుతూ "ప్రతి పిల్లవాడికీ మరింత సౌకర్యవంతమైన వాతావరణంలో విద్యను అందించాలనే సంకల్పంతో ఈ డెస్కులను అందించామని ఇది మా బాధ్యతగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్ జి. దేవేందర్, మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు, ఎంఈఓ దత్తు మూర్తి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ. పద్మజ, పర్సనల్ మేనేజర్ శ్యామ్ సుందర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# స్కూలు బస్సు బోల్తా..విద్యార్థులు క్షేమం

మొగల్తూరు పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం రామన్నపాలెం వద్ద భాష్యం స్కూల్ బస్సు కు తృటిలో పెను ప్రమాదం తప్పింది. నర్సాపురం నుంచి 33 మంది స్కూల్ విద్యార్థులతో వెళుతున్న బస్సు అదుపుతప్పి పంట బోధిలో పడింది అయితే బస్సులో ఉన్న విద్యార్థులకు ఎటువంటి గాయాలు కాకపోవటం తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. విద్యార్థుల ఆర్తనాదాలు విన్న స్థానికులు సంఘటన స్థలం వద్దకు వచ్చి బస్సులో నుంచి వారిని కిందకు దించారు. ప్రమాదానికి అతివేగమే కారణమని స్థానికులు చెబుతున్నారు.

# ఘనంగా ప్రపంచ మెకానిక్ డే దినోత్సవ వేడుకలు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూలై 3** ప్రపంచ మెకానిక్ దినోత్సవాన్ని పురస్కరించుకొని బస్టాండ్ ప్రాంతంలో మెకానిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం యూనియన్ సభ్యులందరూ కలిసి జెండా ఎగరవేసి మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మందమర్రి యూనియన్ అధ్యక్షుడు చిరుత మల్లేష్ మాట్లాడుతూ వాహనాలు, యంత్రాలు మరియు ఇతర సాంకేతిక పరికరాలను సరిచేయడంలో మరియు నిర్వహించడంలో నైపుణ్యం కలిగిన మెకానిక్ ల కృషి మరువలేనిదన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న మెకానిక్ల కృషిని గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎర్రోజు బ్రహ్మం, ప్రధాన కార్యదర్శి ముత్యంపల్లి భాస్కర్, మర్రి రాము, మెరుగు కిషన్, కస్తూరి సత్యం, కుమార్, ఓ శ్రీనివాస్, తుమ్మల శ్రీనివాస్, సురేష్, మున్నా, ఓదెలు, శ్రీను, జగదీష్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగుతాం
## బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూలై 3** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బరిలో దిగుతామని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ అన్నారు. మందమర్రి పట్టణ అధ్యక్షుడు గాజుల శంకర్ ఆధ్వర్యంలో బహుజన్ సమాజ్ పార్టీలో చేరికల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ హాజరైనారు. పార్టీలో చేరిన పలువురు యువకులకు కండువా కప్పి బహుజన్ సమాజ్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లో మంచిర్యాల జిల్లాలో జడ్పీటీసీ ఎంపీటీసీలు గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగుతామని, జిల్లా వ్యాప్తంగా ఉన్న పార్టీ శ్రేణులను ఇప్పటికే సంసిద్ధం చేశామని, జడ్పీ చైర్పర్సన్ ఎన్నికలో బహుజన్ సమాజ్ పార్టీ కీలక పాత్ర పోషిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ రహీం బాబా ఎస్ కే వాజీద్ షేక్ సర్ఫలం మండల అధ్యక్షుడు ఎండి మతిన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు పెన్నులు బ్యాగుల పంపిణీ



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూలై 3** మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం అందుగుల పేట ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు రవి సాగర్ రావు విద్యార్థులకు పెన్నులు బ్యాగులు నోటుబుక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడమే కాకుండా విద్యార్థులకు అన్ని మౌలిక వసతులతో పాటు నాణ్యమైన విద్యను అందించడానికి భారతీయ జనతా పార్టీ తరఫున కృషి చేయడం జరుగుతుందని అందులో భాగంగానే బిజెపి నాయకులు రవి సాగర్ రావు పాఠశాలలో విద్యార్థులకు అవసరమైనటువంటి బ్యాగులు, పెన్నులు నోటుబుక్కులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. మునుముందు ఏమైనా సమస్యలు ఉంటే వారి దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు అందుగుల శ్రీనివాస్, మండలాధ్యక్షుడు జనార్ధన్, ఇన్చార్జ్ సంజీవరావు, కన్వీనర్ అక్కల రమేష్, పట్టణ అధ్యక్షుడు సప్పిడి నరేష్, సంతు రామ్ నాయక్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## వేములవాడ సాయిబాబా ఆలయం వద్ద పేద మహిళలకు చీరలు, పురుషులకు దోవతుల పంపిణీ.
## మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1532 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున లక్ష్మీ గణపతి కాంప్లెక్స్, భీమేశ్వరాలయం, రాజన్న ఆలయం, సాయిబాబా ఆలయాల వద్ద పేదలకు, అన్నార్తులకు అన్నదానం, సాయి నగర్ సాయిబాబా ఆలయం వద్ద, భీమేశ్వరాలయం వద్ద పేద మహిళలకు చీరలు, పురుషులకు ధోవతులు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, నేటి అన్నదాతలుగా మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ శాశ్వత సభ్యులు ఈ బట్టల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మధు మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, పాత సంతోష్, సగ్గు రాహుల్, అరుణ్ తేజ చారి తదితరులు పాల్గొన్నారు.

# మేడారం మహా జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి.

**వసతుల సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలి.**
**మేడారంలో చేపట్టే పనులను శాశ్వతంగా నిలిచేలా ఉండాలి.**
**పక్క ప్రణాళిక తో ముందుకు వెళ్ళాలి.**
**కమిటీ క్షేత్ర స్థాయిలో పరిశీలించి మాస్టర్ ప్లాన్ నివేదిక సమర్పించాలి.**
**రాష్ట్ర ఎండోమెంట్స్ ప్రధాన కార్యదర్శి శైలజా రామయ్యర్.**

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాబలం) జులై 3 :** రెండేళ్లకోసారి జరిగే మేడారం మహా జాతర సందర్భంగా చేపడుతున్న పనులు శ్వాశతంగా నిలిచేలా పనులను పూర్తి చేయాలని, ప్రతి జాతరకు వందల కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తూ పనులు చేపడుతున్నమని తెలంగాణ ఎండోమెంట్ ప్రధాన కార్యదర్శి శైలజ రామయ్యర్ అన్నారు.

గురువారం ఎస్.ఎస్. తాడ్వాయి మండలంలోని మేడారం ఐటీడీఏ గెస్ట్ హౌస్ సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర ర



ఎండోమెంట్స్ ప్రధాన కార్యదర్శి శైలజా రామయ్యర్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అడ్వైజర్ గోవిందహరి లతో కలిసి శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతర, 2026 పై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మేడారం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగాకుండా సౌకర్యాల ఏర్పాటు కొరకు స్టూడియో వన్ ఆర్కిటెక్టర్ రూపొందించిన మాస్టర్ ప్లాన్ పై క్షేత్ర స్థాయిలో పరిశీలన, పూజారులు, అధికారులతో చర్చించుటకు సమావేశ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మేడారం వచ్చే భక్తుల సౌకర్యార్థం చేపట్టే పనుల మాస్టర్ ప్లాన్ నివేదికను కమిటీ క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పక్క ప్రణాళిక తో రూపొందించాలని అన్నారు. కోటిన్నర భక్తులు హాజరయ్యే ఈ నాలుగు రోజుల జాతరకు జిల్లా యంత్రాంగం తగిన ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని, గత జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చెయ్యాలని అన్నారు. ప్రతి జాతరకు కోట్ల రూపాయలతో పనులు చేపడుతున్నమని, ప్రతి పనిని నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు.



అంతుముందు జంపన్న వాగు, చిలుకలగుట్ట, కన్నెపల్లి లోని సారలమ్మ దేవాలయం ను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఎండోమెంట్ అడ్వైజర్ గోవిందా హరి తో కలిసి మేడారంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ వనదేవతలను దర్శించుకోగా సమ్మక్క సారలమ్మ పూజారులు డోలు వాయిద్యాలతో స్వాగతం పలికి గద్దెలపైకి తోడుకొని వెళ్లారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, ఏ పి ఓ వసంత రావు, ఈ ఓ వీరస్వామి, పూజారుల సంఘం అధ్యక్షులు జగ్గారావు, పూజారులు, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతుల విద్యుత్ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పొలంబాట కార్యక్రమం

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాబలం) జులై 3:** రైతుల విద్యుత్ సమస్యల పరిష్కారానికి విద్యుత్ అధికారుల పొలంబాట కార్యక్రమాన్ని చేపడుతున్నామని, ఇందులో వంగిన పోల్ లను, లూజ్ లైన్ లను సరిచేస్తున్నామని, మద్య స్తంభాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. తీగల మధ్య అవసరం ఉన్న చోట స్పేసర్స్ పెడుతున్నామని భూపాలపల్లి సర్కిల్ సిఫ్టీ ఆఫీసర్, డివిజనల్ ఇంజనీర్ టెక్నికల్ టి. వెంకటేశ్వర్లు తెలిపారు. ఇప్పటివరకు పొలంబాట కార్యక్రమం ద్వారా 351 వంగిన పోల్లు, లూజ్ లైన్లు -134. తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్ఫార్మర్ల గద్దెలు-36, మార్చినామని తెలిపినారు. రైతులకు మరింత మెరుగైన, నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా అందిస్తున్నామనీ, వారి సమస్యల పరిష్కార ధ్యేయంగా పొలంబాట కార్యక్రమం సత్ఫలితాలు ఇస్తుందని అన్నారు. రైతులకు విద్యుత్ ప్రమాదల పట్ల అవగహన కల్పిస్తున్నామని అన్నారు. విద్యుత్ పట్ల జాగ్రత్త గా ఉండాలని ముఖ్యంగా రైతు సోదరులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం, వ్యవసాయ పంపు సెట్లను వినియోగించినప్పుడు కరెంటు మోటార్లు, ఫుట్ వాల్వులు, సర్వీసు వైర్లకు ఇన్సులేషన్ విద్యుత్ ప్రసారం జరిగి ప్రమాదాలు జరుగుతున్నాయి. కావున, కరెంటు మోటార్లను కానీ, పైపులను కాని, ఫుట్ వాల్వులను కాని ఏమరపాటుతో తాకకూడదు. వ్యవ సాయ పంపుసెట్లను మరియు స్టార్టర్లను విధిగా ఎర్త్ చేయవలెను. విద్యుత్ ప్రమాదాలు ఎర్త్ చేయబడని పరికరాల వల్లే జరుగుతాయని తెలిపారు అలాగే దీనితో పాటుగా విద్యుత్ సరఫరాలో హెచ్చు తగ్గులు లేకుండా మెరుగైన సరపరా అందించడానికి వ్యవసాయ పంపుసెట్లకు, కెపాసిటర్లు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని అన్నారు. కెపాసిటర్లు -పెట్టుకోవడం వలన మోటార్ల జీవిత కాలం పెరుగుతుందని, లో వోల్టేజి సమస్య ఉండదని అన్నారు.

కెపాసిటర్లు అమర్చడం వలన రియాక్టివ్ పవర్ కాంపన్సేషన్ ద్వారా పవర్ ఫాక్టర్ మెరుగు పడి ట్రాన్స్ఫార్మర్లపై లోడ్ భారం తగ్గి మోటార్లు కాలిపోకుండా మన్నిక పెరుగుతుందని తెలిపారు. ఒకవేళ ట్రాన్స్ఫార్మర్లు ఫెయిల్ అయితే వ్యవసాయదారులు వెంటనే 1912 ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలనీ అన్నారు. ఆ పిర్యాదు సమాచారం వెంటనే వెబ్ అప్లికేషన్ ద్వారా సంబంధిత అధికారి మొబైల్ యాప్ కి వెళ్తుంది. సదరు అధికారి ఆ ట్రాన్స్ఫార్మర్ ను చెక్ చేసి ఫెయిల్ అయ్యిందని నిర్ధారించుకొని వెంటనే పెయిల్ అయ్యిందని యాప్ లో నమోదుచేస్తే సంబందిత %ప్రావీ% రోడ్ అధికారికి ఆ సమాచారం వెళ్తుంది. ఆ ఏర్పాత %ప్రావీ% ఏఈ అధికారి వెంటనే మరొక ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేసి ఆ అధికారికి ట్రాన్స్ఫార్మర్ ను సుకు వెళ్ళవలసిందిగా సమాచారం యాప్ లో నమోదు చేయడం తో ఆ సమాచారం వెళ్తుంది. ఆ ట్రాన్స్ఫార్మర్ ను ఫెయిల్ అయిన చోట ఏర్పాటు చేయడం తో ఫిర్యాదు చేసిన రైతుకు ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని మెసేజ్ వెళు ందిి ఇలా త్వరిత గతిన ట్రాన్స్ఫార్మర్ లను మార్చడం వలన రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా విద్యుత్ సరఫరా అందించడం జరుగుతుందని తెలిపారు.

ఈ ప్రక్రియలో ఒక వేళ 48 గంటలు దాటి ఆలస్యం జరుగుతుందని గుర్తిస్తే పై అధికారులు వెంటనే ఇస్పందించి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకొని యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు జరిగేటట్లు చేస్తారని అన్నారు.

రైతులందరూ తప్పకుండ 1912 కి ఫోన్ చేసి తమ సమస్యను తెలపాలని కోరుతున్నారు...

రైతులు, వినియోగదారులు విద్యుత్ శాఖకు తెలపకుండా స్వయంగా కరెంట్ పనులను చేసుకొని నిండు ప్రాణాలు కోల్పుతున్నారని, కాబట్టి 24/7 అందుబాటులో ఉండే విద్యుత్ శాఖ సిబ్బంది ని సంప్రదించి పనులను చేసుకోవాలని కోరుతున్నారు.

## అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్న వేములవాడ పట్టణంలోని ప్రైవేట్ లాడ్జిని సీజ్ చేసిన ఏఎస్పి శేషాద్రిని రెడ్డి.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ పట్టణంలోని జాతర గ్రౌండ్ ఏరియాలో నందీశ్వర కాంప్లెక్స్ కు ఎదురుగా సాయిచరణ్ అనే వ్యక్తి శ్రీ రాజరాజేశ్వర ప్రైవేటు లాడ్జిలు నడుపుతూ గత కొద్దిరోజులుగా అ సాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాడని ఎటువంటి, సరియైన ధ్రువ పత్రాలు లేకుండా అధిక డబ్బులకు ఆశపడి కిరాయిలకు ఇస్తున్నాడని, ఈ క్రమంలో గత కొద్ది రోజుల క్రితం తప్పుడు ధృవపత్రాలు చూపి ఒక మైనర్ అమ్మాయిని అట్టి లాడ్జికి తీసుకురాగా అట్టి గుర్తింపు పత్రాలు సరిగా చూడకుండా వారికి రూమ్ కిరాయికి ఇవ్వగా తదుపరి ఇట్టి విషయంలో రుద్రంగి పోలీస్ స్టేషన్ నందు పోక్సో, ఎస్సీ, ఎస్ టి. కేసు నమోదు అయినదని పై అధికారుల ఉత్తర్వుల మేరకు గురువారం రోజు అట్టి లాడ్జ్ ను సీజ్ చేయడం జరిగిందని వేములవాడ ఏ ఎస్ పి శేషాద్రిని రెడ్డి తెలిపారు.

## జూలై 4న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరుగనున్న ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గారి సభను విజయవంతం చేయాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



**పరకాల నియోజకవర్గ ప్రతినిధి (ప్రజాబలం) జులై 3:** గురువారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల మండలం %డ% పట్టణం,నడికూడ మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పరిశీలకులుగా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చీట్ల సత్యనారాయణ,రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి మోత్కూరి ధర్మారావు, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు అయిత ప్రకాష్ రెడ్డి గారితో కలిసి పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ...జూలై 4న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరుగనున్న ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గారి సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ మండల అధ్యక్షుల ఆత్మీయ సమ్మేళన బహిరంగ సభలో పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు.

దేశంలోనే తొలిసారిగా గ్రామస్థాయి కాంగ్రెస్ అధ్యక్షులతో ఏఐసిసి అధ్యక్షుడు నేరుగా సమావేశం కానుండడం ఎంతో విశిష్టమైన ఘటనగా అని అన్నారు.సభకు హాజరయ్యే గ్రామ, మండల, నాయకులు సమన్వయంతో ముందుగానే రావాలని సూచించారు.రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు


## రేషన్ బియ్యం ప్రజలకు అందకుండా పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తప్పవు.

### అక్రమంగా నిల్వ ఉంచిన 60 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు.

### జిల్లా టాస్క్ ఫోర్స్ సీఐ నటేష్.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే ఆదేశాల మేరకు ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామంలో భీనవేని దేవయ్య (70) తండ్రి ఎల్లయ్య అనే వ్యక్తి వివిధ ప్రాంతాల్లో తక్కువ ధరకు ప్రభుత్వ రేషన్ బియ్యం సేకరించి, ఎక్కువ ధరకు అమ్మడానికి నిల్వ ఉంచాడన్న సమాచారం మేరకు జిల్లా టాస్క్ ఫోర్స్ సిబ్బంది, ఎల్లారెడ్డిపేట పోలీసులు సంయుక్తంగా ఆకస్మికంగా దాడి చేసి 60 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకొని తదుపరి చర్యల నిమిత్తం దేవయ్యను, అక్రమంగా నిల్వ ఉంచిన 60 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ లో అప్పజెప్పడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్న రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తూ పేద ప్రజలకు అందకుండా పక్కదారి పట్టిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నిరంతరం నిఘ పెడుతూ స్పెషల్ డ్రైవ్ లు చేస్తూ విస్తృత స్థాయిలో దాడులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ దాడులలో టాస్కోఫోర్స్ సిబ్బంది రాజేష్, తిరుపతి, శ్రీనివాస్, శివ పాల్గొన్నారు.





## కోనరావుపేట మండల కేంద్రంలో డ్రై డే, ఫీవర్ సర్వే నిర్వహణ.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, కోనరావుపేట, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలోని వడ్డెర కాలనీలో డ్రై డే నిర్వహించి, ఫీవర్ సర్వే చేపట్టినట్టు మండల ఆరోగ్యశాఖ అధికారి వేణు మాధవ్ తెలిపారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించడంతోపాటు, ప్రతి ఇంటిని సందర్శించి దోమల ఉత్పత్తికి అవకాశం కలిగించే ప్రాంతాలను గుర్తించారు.

పూల కుండీలు, పాత టైర్లు, సంపులు, నీరు నిల్వ ఉండే కుండలపై ప్రత్యేక దృష్టిసారించి కాలనీవాసులకు అవగాహన కల్పించారు. దోమలు పుట్టకుండా, అవి కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచనలు చేశారు.

ఇందులో భాగంగా మురుగు కాలువల్లో దోమల నివారణకు స్ప్రే చేయించగా, ఇండ్లలోను స్పేస్ స్ప్రే నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కోనరావుపేట మండల వైద్యాధికారి డాక్టర్ వేణుమాధవ్, డాక్టర్ చిరంజీవి, సిహెచ్ఓ కృష్ణమూర్తి, ఎస్ యు ఓ మోహన్, సూపర్వైజర్ రషీద్, సువర్ణ, పంచాయతీ కార్యదర్శి సాయి కృష్ణ, ఏఎన్ఎం సరిత తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలి.

### నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు పాఠశాలలు. బి ఆర్ ఎస్ వి.

### తాళం వేసి ఉన్న ఎంఈఓ ఆఫీస్ కు వినతిపత్రం. పోతు అనిల్ కుమార్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ నియోజకవర్గం బి ఆర్ఎస్వి నాయకులు పోతు అనిల్ కుమార్ మాట్లాడుతూ గత పది రోజుల క్రితం ఎంఈఓ కు వేములవాడ పట్టణంలో పర్మిషన్ లేకుండా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని బి ఆర్ ఎస్ వి కోరడం జరిగింది. కానీ ఇప్పటివరకు ఎంఈఓ చర్యలు తీసుకోకపోవడం పట్ల, తాత్పర్యం ఏమిటని నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థుల తల్లిదండ్రులను దోచుకుంటుంటే ఎం ఈ ఓ స్పందించకపోవడం, ఎంఈఓ కు విద్యాసంస్థలకు ఏమైనా ఒప్పందాలు ఉన్నాయా, ఎన్నిసార్లు ఎంఈఓ కార్యాలయానికి వచ్చిన ఎంఈఓ ఉండకపోవడం, డీఈవో కు అన్ని విద్యార్థి సంఘాల నాయకులు వినతి పత్రాలు ఇచ్చిన కూడా ఇప్పటివరకు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఒక్క పాఠశాలను కూడా సందర్శించకపోవడం, ప్రైవేట్ పాఠశాలలకు అధికారుల అండదండలు ఉన్నట్లుగా మా బి ఆర్ ఎస్ వి భావిస్తున్నదని, జిల్లా కలెక్టర్ ఎందుకు ప్రైవేట్ పాఠశాలలపై మౌనం పాటిస్తున్నారని, అధికార పార్టీ నాయకుల కనుసన్న లో నడుస్తున్నాయని, ఇంత విచ్చలవిడిగా పాఠశాలల పేర్లు, బోర్డులు పెట్టి నడిపిస్తున్న అధికారులు మాత్రం చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉంది అన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి పర్మిషన్ లేకుండా నడుస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్వీ తరపున కోరడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మల దిలీప్, ఎండి పర్వేజ్, శివ, రాకేష్ లు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల లో లబ్ధి కోసమే కాంగ్రెస్ ప్రభుత్వ ఆరాటం.

### బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎర్రం మహేష్.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** మధ్య మానేరు జలాశయంలో ముంపునకు గురైన నిర్వాసితుల సమస్యలను పరిష్కరించడంలో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యాయని, త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో లబ్ధి పొందడానికి ముంపు గ్రామాల నిర్వాసితుల సమస్యలను పరిష్కరిస్తున్నట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దరఖాస్తుల స్వీకరించడం విడ్డూరంగా ఉందని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎర్రం మహేష్, వేములవాడ అర్బన్ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత పది సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ పార్టీ భూ నిర్వాసితులను నిండా ముంచిందని, ముంపు గ్రామాల్లో నిర్వాసితులకు అందాల్సిన పరిహారాలను ఇవ్వడంలో పూర్తిగా విఫలమైందని, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ నిర్వాసితులకు ఏదో చేస్తున్నట్లు భ్రమలు కల్పిస్తూ, భూ నిర్వాసితులను ఆదుకుంటామని చెప్పడం సిగ్గుచేటని, స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఆడుతున్న బిఆర్ఎస్, కాంగ్రెస్ ఆటలు సాగవని ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారని, ముంపు గ్రామాల నిర్వాసితుల సమస్యలు పరిష్కారం కావాలంటే బిజెపి పార్టీతోనే సాధ్యమని వారన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీ అత్యధిక మెజార్టీ స్థానాలను కైవసం చేసుకుంటుందని వారు జోస్యం చెప్పారు.

## రుద్రంగి అటవీ ప్రాంతంలో ఆత్మహత్య చేసుకున్న గుర్తు తెలియని వ్యక్తి.

### మృతదేహం పూర్తిగా కుళ్ళిపోయిన స్థితిలో ఉండడంతో కలకలం.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, రుద్రంగి, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలోని పల్లె ప్రకృతి వనం సమీపంలోని అటవీ ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన కలకలం రేపుతుంది. మృతదేహం పూర్తిగా కుళ్ళిపోయిన స్థితిలో ఉండడం అక్కడి వాసుల్లో భయాన్ని రేకెత్తిస్తుంది. ఈ విషయాన్ని గొర్ల కాపర్లు గుర్తించి స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న రుద్రంగి పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. మృతుడిని గుర్తించేందుకు పోలీసులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ప్రాథమిక దర్యాప్తులో ఇది ఆత్మహత్యగా భావిస్తున్నప్పటికీ, ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ మేరకు రుద్రంగి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## రామచందర్ రావుకు శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నేతలు



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూలై 3:**కొత్తగా తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు గా నియమించబడిన రాంచందర్ రావు ను నాచారం డివిజన్ కు చెందిన పలువురు బీజేపీ నేతలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో బీజేపీ సీనియర్ నాయకులు వై సత్యనారాయణ, బెక్కరి రవీందర్ రెడ్డి, రాగిరి మోహన్ రెడ్డి, కాటీపల్లి రవీందర్ రెడ్డి, మల్కాప్రకాష్, డివిజన్ అధ్యక్షులు నవీన్,అభిషేక్ గౌడ్, దయ గౌడ్, రవికాంత్, ప్రతాప్ రెడ్డి, సాయి గౌడ్, వెంకట్ నాయక్, నవీన్, బాలు తదితరులు పాల్గొన్నారు

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com